ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 12, మే 2025 16 పేజీలు



2 లో..

# ఉగ్ర భానుడు

## రోజురోజుకూ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు





- ఉదయం ఎండలు...
సాయంత్రం వర్షం...
- ఉక్కిరిబిక్కిరి అవుతున్న జిల్లా ప్రజలు
- 42 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు...

**కొత్తగూడెం, మే 11 – ప్రభాతవార్త:**
రోజురోజుకు భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. సూర్యుడికి భూమి అతిచేరువగా వచ్చేసిందా... లేదా ఆకాశానికి చిల్లుపడి సూర్యుడి వేడి ఎక్కువ అవుతుందా అనే అనుమానాలను జిల్లా వాసులు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల కంటే కొత్తగూడెంలో ఎండ తీవ్రత మరీ ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే సింగరేణి బొగ్గుగనుల ప్రాంతం కావడంతో పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు మించి అధికంగా ఉంటోంది. దీనికి తోడు ఉక్కపోత. ఫ్యాన్లు, కూలర్లు ఎంత సేపు వినియోగించినా కానీ ఎండ వేడిమి తగ్గడం లేదంటూ జనం అల్లాడి పోతున్నారు. సూర్యుడి వేడిమి ఒకవైపు అయితే మరో వైపు అకాల వర్షాలు కూడా


# ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలి...

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



15వ పేజీలో...







# ఉగ్రభానుడు...

### (మొదటి పేజీ తరువాయి..)





ఉదయం ఎండ 42 డిగ్రీలుగా ఉంటే మద్యాహ్నాం దాటిన తర్వాత వాతావరణం పూర్తిగా చల్లబడి వర్సాలు వస్తున్నాయి. ఒకే రోజు రెండు రకాల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు నానా యాతన పడుతున్నారు. వర్షం పడి వాతావరణం చల్లబడింది అనుకునే లోపే ఎండ వేడిమి అధికంగా ఉండటంతో భూమిలో ఉండే వేడి మొత్తం బయటికిరావడంతో జనం మరింత ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు...

**– రోజురోజుకు పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు..**

రోహిణి కార్తెలో రోళ్లు పగిలేంత ఎండలు వస్తాయని మన పూర్వీకులు చెప్పిన మాటలు ఇప్పుడు నిజమనిపిస్తోందని, ఎందుకంటే పగటి ఉష్ణోగ్రతలు రోళ్లను పగలగొట్టేంత ఎక్కువగా ఉన్నాయంటూ జనం భయాందోళన చెందుతున్నారు. దీనికి తోడు వర్షాలు రావడంతో శరీరం రెండు రకాల ఉస్ణోగ్రతలను స్వీకరించకలేక పరిపరి విధాలుగా అవుతోందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఎండ వేడిమికి బయటికి వెళ్లలేకపోతున్నామని, అత్యవసరమైతే ఖచ్చితంగా వెళ్లాల్సిన పరిస్థితి అయితే మాత్రం నానా యాతన పడుతున్నామంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఎండ వేడిమి రోజురోజుకు మరింత ఎక్కువవుతోంది. ప్రతీ రోజు 42 డిగ్రీలకు మించి ఎండలు దంచి కొడుతుండటంతో చిన్నపిల్లలు, వృద్దులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు చల్లటి నీడను, చల్లని గాలిని కోరుకుంటున్నారు. గాలిలో ఉన్న తేమశాతం పూర్తిగా తగ్గిపోవడంతో వేడిగాలులు వీస్తున్నాయి. వడగాల్పులకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

**– నీళ్ల లేని చలివేంద్రాలు...**

ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో అధికారులు హడావుడిగా చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంతో పాటు ప్రధాన కూడళ్లు, మండల కేంద్రాలు, పంచాయతీ కేంద్రాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ఎండ వేడిమికి ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నామని చెప్తున్నారే తప్ప అక్కడ తాగడానికి చుక్కనీరు కూడా ఉండటం లేదంటూ ప్రయాణీకులు చెప్పుకుంటున్నారు. చలివేంద్రం అంటూ బోర్డులు పెట్టి అక్కడ ఒక పది కుండలు లేదా, పది కూలింగ్ క్యాన్లు పెట్టి అలా అలంకార ప్రాయంగానే ఉంచుతున్నారని, నీళ్ల పోయానికి ఎవరు లేకపోవడం, నీళ్ల అయిన తర్వాత మరలా నీటిని ఏర్పాటు చేయడానికి ఎవరూ లేకపోవడంతో ప్రయాణీకులు దాహార్తిని తీర్చుకోలేకపోతున్నారు. ఒక లీటర్ నీటిని కొనుగోలు చేయాలంటే ఎంత కాదనుకున్నా రూ.20 అవుతోందని, ఒకరిద్దరికి మాత్రమే సరిపోతుందని, ఇక ఫ్యామిలీ మొత్తం బయటికి వస్తే నీళ్ల కోసమే రూ.200 వరకు ఖర్చు అవుతోందని ప్రజలు చెప్తున్నారు. చలివేంద్రాలకు వెళ్లి దాహార్తిని తీర్చుకుందామనుకంటే అక్కడ నీళ్లు కూడా దొరకడం లేదంటూ ప్రజలు వాపోతున్నారు.

**– ఆదివారం నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు మండలాల వారీగా ఈ విధంగా ఉన్నాయి...**

| మండలం | లోకేషన్ | ఉష్ణోగ్రతలు |
|---|---|---|
| భద్రాచలం | సబ్‌కలెక్టర్ ఆఫీస్ | 42.7 |
| మణుగూరు | మణుగూరు | 42.6 |
| లక్ష్మీదేవిపల్లి | లక్ష్మీదేవిపల్లి | 42.5 |
| చుంచుపల్లి | గరిమెళ్లపాడు | 42.4 |
| అశ్వాపురం | అశ్వాపురం | 42.2 |
| మణుగూరు | జీఎం ఆఫీస్ | 41.6 |
| సుజాతనగర్ | సుజాతనగర్ | 41.6 |
| చంద్రుగొండ | మద్దుకూరు | 41.3 |
| దుమ్ముగూడెం | దుమ్ముగూడెం | 41.2 |
| చర్ల | సత్యనారాయణపురం | 40.6 |
| పాల్వంచ | యానంబైలు | 40.5 |
| కొత్తగూడెం | పాత కొత్తగూడెం | 40.5 |
| పినపాక | ఏడూళ్ల బయ్యారం | 40.3 |
| ఇల్లెందు | ఇల్లెందు | 40.2 |
| ఆళ్లపల్లి | ఆళ్లపల్లి | 40.2 |
| గుండాల | గుండాల | 40.1 |
| టేకులపల్లి | కోయగూడెం | 39.9 |
| పాల్వంచ | సీతారాంపట్నం | 39.7 |
| జూలూరుపాడు | జూలూరుపాడు | 39.4 |
| అన్నపురెడ్డిపల్లి | పెంట్లం | 39.3 |
| బూర్గంపాడు | బూర్గంపాడు | 39.1 |
| ములకలపల్లి | ములకలపల్లి | 39.1 |
| భద్రాచలం | గోదావరి బ్యాంకు | 39.1 |
| టేకులపల్లి | టేకులపల్లి | 38.8 |
| ఇల్లెందు | 24 ఏరియా ఇల్లెందు | 38.7 |
| అశ్వారావుపేట | అశ్వారావుపేట | 38.4 |
| దమ్మపేట | నాయుడుపేట | 38.3 |

**– 42 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు...**

గత పదిహేను రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటి నమోదు అవుతుండటంతో ప్రజలు నానా యాతన పడుతున్నారు. దీనికితోడు పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఉదయం 10 గంటలకే ఇంటి నుంచే వచ్చే వారంతా రోజంతా షాపింగ్ అని, సామాన్లు కొనుక్కోవడం అంటూ రాత్రి వరకు ఉండాల్సి వస్తోందని, చేసేదేమీ లేక ఈ ఎండలోనే బయట తిరగాల్సి వస్తోందని ప్రజలు చెప్తున్నారు. ముహుర్తాలు కూడా ఈ నెలలోనే ఎక్కువగా ఉండటం, జూన్ నెల నుంచి వర్షాలు, ముహుర్తాలు కూడా లేకపోవడంతో ప్రజలంతా ఈ నెలంతా పెళ్లిళ్ల హడావుడిలో బిజీబిజీ అవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు దంచి కొడుతుండటంతో అధికారులు ప్రజలు సూచనలు చేస్తున్నారు. వైద్యాధికారులకు తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎండ దెబ్బ తగిలిన వారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని సూచిస్తున్నారు.

**– ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్**

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపారు.వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు.ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నాం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారు లను ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నాం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు.

చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్వి చక్రవాహానాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చున్నారు.చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.



## నేడు జరిగే ఇంటర్వ్యూ వాయిదా

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుదారులకు నేటి నుంచి 16వ తేదీ వరకు నిర్వహించబడే ఇంటర్వ్యూలు అనివార్య కారణాల వలన వాయిదా పడినట్లు ఎంపిడిఓ ఎం రాజు తెలిపారు. తిరిగి ఇంటర్వ్యూలు నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటించి ఆయా తేదీలలో ఇంటర్వ్యూ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుదారులు ఎలాంటి అపోహలను నమ్మకూడదని ఆయన అన్నారు.

## విద్యార్థులు పట్టుదల తో చదువు కొని ఉన్నత శిఖరాలు అందుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి

### సిపిఎం ఏజెన్సీ కమిటీ ఆధ్వర్యంలో టెన్త్ మరియు ఇంటర్ విద్యార్థులకు ఆత్మీయ సన్మానం

*ములుగు, మే 11, ప్రభాతవార్త :*



చదువు కుంటేనే సమాజం లో మంచి గుర్తింపు వస్తుందని ములుగు మండల విద్యా అధికారి వజ్జ తిరుపతి అన్నారు. మండలం లోని రాయిని గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏజెన్సీ లోని అంకన్నగూడెం, జెగ్గన్నగూడెం, సర్వాపూర్, పెగడపల్లి, కొత్తూరు, యాపలగడ్డ, పంచో తుక్కు ల పల్లి గ్రామాల్లోని టెన్త్ మరియు ఇంటర్ మెరిట్ విద్యార్థుల ను సిపిఎం ఏజెన్సీ కమిటీ కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాదికారి వజ్జ తిరుపతి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతు ఎవరు దోసుకొని ఆస్థి ఒక చదువు మాత్రమే అని అన్నారు. చదువు కు పేదరికం అడ్డు కాదని పట్టుదల తో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని అయన అన్నారు. అనంతరం20 మంది మెరిట్ విద్యార్థుల ను మండల విద్యాశాఖ అధికారి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విద్య వంతుల వేదిక నాయకులు వజ్జ రాజు సిపిఎం నాయకులు కొర్ర రాజు. తవిటి నారాయణకల్తీ నవీన్. ప్రజా సంఘాల నాయకులు గుండె మీది వెంకటేశ్వర్లు, గొంది సాంబయ్య. వివో సంఘం అధ్యక్షురాలు వంక ఐశ్వర్య. తవిటి లక్షి మ్మ.ఉపసర్పంచ్ తవిటి విజయ.పావని.శ్రీలత తో పాటు 40 మంది పాల్గొన్నారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి

*మంగపేట మే11, ప్రభాతవార్త.*

మంగపేట మండలంలోని వాగు ఒడ్డుగూడెంకు చెందిన బుడుగుల పిచ్చయ్య ఎండ తీవ్రతను తట్టుకో లేక వడ దెబ్బకు గురై తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో పెరుగుతున్న ఎండల తీవ్రత కు వడదెబ్బకు గురైన బుడుగుల పిచ్చయ్య ను భద్రాచలం లోని సామాజిక వైద్యశాలకు తరలించి వైద్యం చేసిన ఉపయోగం లేకుండా పోయింది. బుడుగుల పిచ్చయ్య మృతి చెందటం జరిగింది. ఈ విషయం మంగపేట మండలం తహసిల్దార్ కు, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి కి తెలియజేనట్లు స్థానికులు తెలిపారు.

## సిపిఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సిపిఎల్ క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. పోటీలను మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భద్రాద్రి రాజిరెడ్డి మాజీ కౌన్సిలర్లు మానస గంగయ్య గౌడ్ దండేజమున కృష్ణ కొత్తూరు మహేష్ వలుటీం సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎల్ క్రికెట్ పోటీలలో పట్టణంలోని 9వ వార్డు క్రికెట్ క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టులను పంపిణీ చేశారు ఈ మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, క్రికెట్ క్రీడాకారులకు స్పోర్ట్స్ టి షర్టులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు నాయకులు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో వేసవి శిక్షణ శిబిరాలు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా


జనగామ టౌన్, మే 11 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి లో ఏదొక ప్రతిభ దాగి ఉంటుందని, దాన్ని బయటకు తీసి అందులో శిక్షణ ఇప్పించి ఆ కళ వారికి ఆర్థికంగా ఉపయోగ పడాలన్న లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించిందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజురోజుకూ చదువుల్లో ర్యాంకులు, మార్కులే ప్రాధాన్యంగా మారిపోయాయన్నారు. చిన్నారులు ఎక్కువ సమయం పుస్తకాలతోపాటు టీవీలు, మొబైల్ ఫోన్లకు అతుక్కుపోతుండటంతో వారి మెదళ్లలో ఊహాశక్తి, సృజనాత్మకత తగ్గిపోతోందని,ఏడాది పొడవునా పుస్తకాలతో కుస్తీపట్టే విద్యార్థులు, వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్‌ల ద్వారా ఎన్నో కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలని ప్రభుత్వ ఆలోచనలో భాగంగావేసవి సెలవుల్లోనూ విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచాలని ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలకు శ్రీకారం చుట్టిందన్నారు.మన జిల్లాలోని జనగామ మండలంలోని కేజీబీవీ చౌడారంలో ఈనెల 5వ తేదీన ప్రారభమైన నివాస వేసవికాల శిబిరం 15రోజుల పాటు జరుగుతుందన్నారు.6వ తరగతి నుండి 11వ తరగతి వరకు చదువుతున్న బాలికలు ఈ శిబిరంలో పాల్గొనడానికి అర్హులన్నారు. ఇప్పటివరకు దాదాపు 56మంది బాలికలు వివిధ కళల్లో శిక్షణ పొందుతున్నారన్నారు.15రోజుల పాటు నృత్యం, సంగీతం, క్రీడలు, యోగా, స్పీడ్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లిష్ వంటి కార్యాచరణల్లో శిక్షణ ఉంటుందన్నారు.నిపుణులైన సిబ్బందితో, సంరక్షకుల పర్యవేక్షణలో, స్నేహపూర్వక వాతావరణంలో క్యాంపు నిర్వహణ జరుగుతోందిక్యాంపు కోఆర్డినేటర్స్‌గా రాణి, రజిత ప్రత్యేక అధికారులుగా క్యాంప్‌లో ఎస్ఓలు పీఈటీలు, సీఆర్‌టీలు పీజీసీఆర్‌టీలు, నైట్ వాచ్ వుమన్‌లు నైట్ డ్యూటీలో కూడా ఉంటారని తెలిపారు.

- వివిధ అంశాలపై శిక్షణ..: పి ల్లల ఆసక్తికనుగుణంగా కుట్టు, అల్లికలు, ఇండోర్ గేమ్స్, బొమ్మలు తయారు చేయడం, చిత్ర లేఖనం, డ్యాన్స్, సంగీతం, డ్రమ్స్ వాయించడం, పాటలు పాడడం, ఏకపాత్రాభినయం, మిమిక్రీ, స్కిట్స్, మైమ్, యాంకరింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ గణితం, మౌలిక కంప్యూటర్ పరిజ్ఞానం, కథలు చెప్పడం, రాయడం, చేతిరాత అభివృద్ధి పరుచుకోవడం, వ్యక్తిత్వ వికాసం, సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేయడం, సామాజిక సేవ, తెలంగాణ సాంప్రదాయ కళలపై శిక్షణ ఇవ్వనున్నారని చివరిరోజు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను కూడా అందిస్తున్నట్లు తెలిపారు.

## హనుమాన్ పెద్ద జయంతి పోస్టర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 20 నుండి జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల పోస్టర్ ను ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు, ఈ మేరకు ఆలయ అధికారులు, అర్చకులు జయంతి ఉత్సవాలకు హాజరు కావలసిందిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్య ను ఆహ్వానించారు, అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదాలను ఎమ్మెల్యేకి అందజేశారు, కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, ఆలయ సూపరిండెంట్లు సునీల్, హరిహరనాథ్, ఆలయ స్థానాచార్యులు కపిందర్ ,ఉప ప్రధానార్చకులు చిరంజీవి పాల్గొన్నారు

## అగ్నివీర్ మురళి నాయక్ కు అశ్రునివాళి

మల్హర్ రావు, మే 11, ప్రభాతవార్త

మండలంలోని అన్సన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు బానోతు రాజ్ కుమార్ ( ఢిల్లీ రాజు) ఆధ్వర్యంలో దేశం కోసం,ధర్మం కోసం,దేశ రక్షణ కోసం,భారతదేశ పౌరుల స్వేచ్ఛ కోసం,నమ్ముకున్న సిద్ధాంతం కోసం,దేశ ప్రజల రక్షణే తన లక్ష్యంగా బోర్డర్ పై సేవలు అందిస్తూ శుక్రవారంతెల్లవారుజామున భారతదేశంపై పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన వీర భరతమాత సైనికుడు మురళి నాయక్ కు అశ్రునివాళులు అర్పిస్తూ గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీనిర్వహించారు. గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

నల్లబెల్లి, మే 11, ప్రభాతవార్త

దేశంలో ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే రైతు వ్యతిరేక విధానాలపై రైతన్నలు ఏకమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని రైతు సంఘం మండల నాయకులు బొడిగె సమ్మయ్య అన్నారు. రైతులు వ్యవసాయ కూలీలు దేశవ్యాప్తంగా మే 20 తేదిన జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్‌బంద్‌ను రైతు సోదరులందరు పాల్గొని జయప్రదం చేయాలని రైతుబంధు పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేస్తూ పోరాటం చేస్తున్నటువంటి రైతులను అణిచివేస్తూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సర్వనాశనం చేసేటువంటి విధంగా నరేంద్రమోడి ప్రభుత్వం విధానాలు కొనసాగుతూ ఉన్నాయి. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కడియాల వీరాచారి, గంగారపు లింగయ్య, కడియాల మనోహర్, పల్లె రవి, మేరకుర్తి సారయ్య, గిరవైన సాంబయ్య, బొడిగ నారాయణస్వామి, కత్తి సమ్మయ్య, బొడిగ కోటి, బొడిగ సిద్ధు, గుండేటి బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

ఖానాపురం, మే 11, ప్రభాతవార్త

మండలంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తలగంపల రాజశేఖర్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా ఆ కుటుంబానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఒక క్వింటా బియ్యం అందించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతిపట్ల వారు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్ల జగన్మోహన్‌రెడ్డి, ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ల బిక్షంరెడ్డి, ఎల్ల వీరస్వామి, ముదును స్వామి, మర్రి వెంకన్న, మర్రి ప్రభాకర్, మర్రి రాజాలు, మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో ఆంధ్రజ్యోతి మాజీ విలేకరి తుమ్మల దేవేందర్‌రావు మృతి

నేలకొండపల్లి, మే 11 ప్రభాతవార్త:



నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఆంధ్రజ్యోతి మాజీ విలేకరి తుమ్మల దేవేందర్‌రావు (75) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మృతుడు దేవేందర్‌రావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే పలువురు స్థానిక జర్నలిస్టులు, వివిద రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులు మృతుడు దేవేందర్‌రావు భౌతికకాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.

## అనారోగ్యంతో విఆర్ఏ మృతి

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:



మండల పరిధిలోని తల్లంపాడు గ్రామానికి చెందిన విఆర్ఏ యాకుబ్ (70) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్ వారి ఇంటికి వెళ్లి యాకుబ్ మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. తహసీల్దార్ రాంప్రసాద్ ఆదేశాల మేరకు దహన సంస్కారాలకు రూ.10 వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భార్య చనిపోయిన రెండు రోజులకే.. భర్త మృతి

### - ఊటుకూరు గ్రామంలో విషాదం




కామేపల్లి, మే 11 ప్రభాతవార్త :

భార్య చనిపోయిన రెండు రోజులకే భర్త కూడా మృతి చెందిన సంఘటన కామే పల్లి మండలం ఊట్కూరు గ్రామంలో చో టు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.తాళ్లూరి చిన్న వెంకటరత్న మ్మ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మృతి చెందింది.భార్య మృతి చెంది 48 గంటలు గడవకముందే భర్త తాళ్లూరి స త్యమయ్య కూడా భార్య మృతి చెందిన బాధతో పాటు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.గ్రామంలో రెండు రోజుల వ్యవధిలోనే ఒకే కుటుంబంలో భార్యాభ ర్తలు అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామంలో విషాదం అలుముకుంది.

# చెత్త పొగతో శ్రీరాముడికి ధూపం

**-ఉక్కిరిబిక్కిరికి లోనవుతున్న రామాలయ పరిసర ప్రాంత ప్రజానీకం**
**-కరకట్టపై పోస్తున్న చెత్త డంపింగ్ యార్డ్‌ను తరలించాలి**
**-ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న గ్రామపంచాయతీ అధికారులు**
**-సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్లను ఆపి ఆందోళన చేస్తున్న ప్రజలు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
రామాలయంకు కూతవేటు దూరంలో కరకట్ట పై పోస్తున్న చెత్త డంపింగ్ ను పట్టణ శివారుకు తరలించాలని, ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వీడాలని సిపిఎం ఆధ్వర్యంలో ముదిరాజ్ బజారు, సప్తా దిగువ, రామాలయం పరిసర ప్రాంతాల ప్రజలు కరకట్ట పైకి చెత్తను తరలిస్తున్న పంచాయితీ వాహనాలను అడ్డుకొని ఆందోళన నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం. బి. నర్సారెడ్డి లు మాట్లాతు పట్టణంలో సేకరించిన చెత్తను కరకట్టపై పోసి తగలబెట్టడంతో పొగ కమ్ముకుని రామాలయం వైపు, కాలనీ వైపు పొగ వ్యాప్తి చెందడంతో రామాలయం వచ్చే భక్తులతో పాటుగా పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న కాలనీ ప్రజలు తీవ్ర అస్వస్థలకు గురవుతున్నారని అన్నారు. నిత్యం డంపింగ్ చేస్తున్న చెత్త వల్ల వస్తున్న దుర్వాసన, పొగ కాలుష్యం కారణంగా పరిసర ప్రాంత ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, లివర్, కిడ్నీ, క్యాన్సర్ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని, ప్రజల ప్రాణాలు తీసుకున్న డంపింగ్ యార్డ్ ను శాశ్వతంగా ఇక్కడి నుంచి తరలించాలని అన్నారు. గతంలో సిపిఎం నిర్వహించిన పోరాట ఫలితంగా సుందరయ్య కాలనీలో చెత్త డంపింగ్ యార్డ్ ను నిర్మించారని, దాన్ని అట్టహాసంగా ప్రారంభించామని చెప్పుతున్న మంత్రులు అధికారులు స్థానిక ఎమ్మెల్యే గారు పట్టణంలో సేకరించిన చెత్తను కరకట్ట పైన తీసుకొచ్చి ఎందుకు పోస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. భద్రాచలం శ్రీరాములు వారికి గ్రామపంచాయతీ చెత్త పొగతో నిత్యం ధూపం పడుతున్నారని విమర్శించారు. ఈ సమస్య పట్ల జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఐటీడీఏ పీవో గారు స్పందించాలని కోరారు.ప్రజల ప్రాణాల పట్ల గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే చెత్త డంపింగ్ యార్డ్ ను పట్టణ శివారుకు తరలించాలని లేనియెడల ప్రజా ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు చుక్కా మాధవరావు, శాఖ కార్యదర్శి ధనలక్ష్మి, స్థానిక ప్రజలు సీత, హైమావతి, రామలక్ష్మి, రమణ, సీతామహాలక్ష్మి, రమేష్,రాంబాబు పిలక రెడ్డి, ఏసు,కళావతి తదితరులు పాల్గొన్నారు.






## సురేష్ బాబు తోటమళ్లకు కవిరత్న జాతీయ పురస్కారం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణానికి చెందిన ఫీజికల్ సైన్స్ స్కూలు అసిస్టెంట్ ఉపాధ్యాయుడు,ప్రముఖ కవి సురేష్ బాబు తోటమళ్లకు "కవిరత్న " జాతీయ పురస్కారం లభించింది .ఏలూరులో మే 10 ,11 తేదీలలో జరిగిన శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ సాహితీ సంబరాలలో సురేష్ బాబు తన కవితా గళం వినిపించారు. ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ ,శ్రీశ్రీ కళావేదిక సీఈఓ కత్తిమండ ప్రతాప్‌లు ఈ సందర్భంగా సురేష్‌బాబుకు కవిరత్న జాతీయ స్థాయి పురష్కారాన్ని అందించి జ్ఞాపిక ,శాలువాలతో ఘనంగా సత్కరించారు .ప్రపంచ స్థాయిలో భద్రాద్రి ఖ్యాతిని చాటిన సురేష్ బాబు తోటమళ్ళను చర్ల మండల విద్యాధికారి ,తేగడ హై స్కూలు ప్రధానోపాధాయ్యుడు పీ.వీ.రమణ అభినందించారు .ఇప్పటికే పలు పురష్కారాలు పొందిన సురేష్ బాబు ఇటీవల ప్రకటించిన పది ఫలితాలలో సైన్స్ సబ్జెక్ట్‌లో నూరు శాతం ఫలితాలు సాధించారు.

# రెవెన్యూ పరిధిలో లేని గ్రామాలకు ఇసుక ర్యాంపులకు అనుమతులు ఎలా ఇచ్చారు?

**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల మండలం ఆదివారం జీఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ... సుబ్బంపేట పంచాయతీ పరిధిలో గల రెవెన్యూ గ్రామాలు కానీ బి.ఎస్.రామయ్యనగర్ గొల్లగూడెం, క్రాంతి పురం గ్రామాలకు నిబంధనలకు విరుద్ధంగా రెవెన్యూ బౌండరీస్ లేనప్పటికీ అనధికారికంగా రెవెన్యూ అధికారులు ఏ రకంగా ఇసుక ర్యాంపుకు అనుమతులు ఎలా ఇచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీలో పేసా చట్టాన్ని తుంగలో తొక్కి ఇసుక బడా కాంట్రాక్టర్లకు పైరవీలతో (టీఎస్ఎండీసీ) ఇరిగేషన్ అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కొయ్యూరు పంచాయతీ పరిధిలో రెవెన్యూ గ్రామాలు ఉన్నప్పటికీ) రామంజపురం రేగుంట ఆ గ్రామాలకు అనుమతులు ఇవ్వకుండా, రెవెన్యూ లేని గ్రామాలకు అనుమతులు లాబింగ్ తోటి అనుమతులు తీసుకొచ్చి, నూతన పంచాయతీ రాజ్ పంచాయత్ చట్టాన్ని, వాల్టా చట్టాన్ని, ఇరిగేషన్ చట్టాన్ని, రెవెన్యూ చట్టాన్ని, ఉల్లంఘన చేస్తూ చట్ట విరుద్ధంగా సహజ ఆదివాసి వనరులను దోచుకోవడానికి ఈ రకంగా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. తక్షణమే ఆ ఇసుక ర్యాంప్ అనుమతులను రద్దు చేయటానికి జిల్లా అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో (జీఎస్‌పి) వర్కింగ్ ప్రెసిడెంట్ పూనేం వరప్రసాద్, విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్పా ప్రకాష్, పర్శిక అనిల్, కారం ప్రశాంత్ పాల్గొన్నారు.



## ఆదివాసీ యువతికి ఓయూ నుంచి డాక్టరేట్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలానికి చెందిన ఈసం జ్యోతిర్మయికి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. భౌతిక శాస్త్రంలో ఆమె సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కుమార్తె అనురాధ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పీహెచ్ (ఆర్ట్స్) పూర్తి చేసిన మొదటి ఆదివాసీ మహిళ కాగా, భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన ఆదివాసీగా జ్యోతిర్మయి రికార్డు సృష్టించారు. ఆమె తండ్రి అనంతయ్య భద్రాచలం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తుండగా, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు అరికట్టాలని, నిజమైన నిరుపేదలను గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ పలువురు సీనియర్ నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీలోని ఒక వర్గ నాయకులు చెప్పిన విధంగా అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలు రూపొందిస్తున్నారని, దానికి భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు సిఫార్సు చేస్తున్నారని, దీంతో నిజమైన బాధితులు ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వ విధానం ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా అధికారులు చేయాల్సి ఉండగా ... నియమాలు తుంగలో తొక్కుతున్నారని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిర్వీర్యం చేయడం సామాన్య ప్రజల నమ్మకాన్ని నాశనం చేసే చర్యగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం పథకాలను వాడుకోవడం ఎంతమాత్రం సహించరానిదని, నిజమైన అర్హులను ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తెల్లం హరికృష్ణ, బైరెడ్డి సీతారామారావు, శిరపు అప్పలరెడ్డి, కనుబుద్ధి దేవా, సిద్ధి ప్రవీణ్, డింగి సందీప్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



## పాడైపోయిన ఆర్ అండ్ బీ రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ధర్నా

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం డి.కొత్తగూడెం – చిన్నార్లగూడెం ఆర్ అండ్ బి రోడ్డును 15 సంవత్సరాల క్రితం పోసిన రోడ్డు ని అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదివారం సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపందా ఆధ్వర్యంలో రోడ్డుమీద నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు సాయన్న గ్రామస్తుల తరుపున మాట్లాడుతూ ... గత 15 -20 సంవత్సరాలుగా పాడైపోయి ఉన్నా మెటల్ రోడ్డు ప్రభుత్వాలు మారిన నూతన నిర్మాణానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల నుంచి ఆ రోడ్డు శాంక్షన్ అయిందని వాదనలు వినిపిస్తున్నాయని అయినప్పటికీ ఈ రోడ్డుని ఎవరూ పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా రైతులు బాధలు అర్థం చేసుకొని రోడ్డు నిర్మాణం చేయాలని చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# పాలిసెట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**భద్రాచలం, ప్రభాతవార్త :**
పాలిసెట్ 2025 ఈనెల 13వ తేదీన నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ భద్రాచలం ప్రిన్సిపాల్, కో ఆర్డినేటర్ డా.కే.జాన్ మిల్టన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్(4801), ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ సైన్స్ బ్లాక్(4807) అని రెండు సెంటర్లలో 719 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కేంద్రాలకు ఒక గంట ముందుగానే అభ్యర్థులు చేరుకోవాల్సిందిగా సూచించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సెంటర్ లోకి అనుమతి ఇస్తామని, పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన సెంటర్ లోనికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. హాల్ టికెట్, హెచ్. బి. పెన్సిల్, బ్లాక్/ బ్లూ బాల్ పాయింట్ పెన్ మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి క్యాలిక్యులేటర్, వాచ్, మొబైల్స్, పర్సులు,షూస్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించేది లేదని చెప్పారు. హాల్ టికెట్ పై ఫోటోలు స్పష్టంగా లేని అభ్యర్థులు గెజిటెడ్ ఆఫీసర్ ద్వారా తమ ఫోటోలను ధ్రువీకరించుకోవాలని ఆయన తెలిపారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం వేదికగా మంత్రిపై లంబడోళ్ళ లడాయి: మోతిలాల్ నాయక్

- ఏజెన్సీ చట్టాలపై ప్రశ్నిస్తే అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారు... మా జోలికి వస్తే సహించం
- భద్రాద్రి ఏజెన్సీ జిల్లాలో గిరిజనులపై అణిచివేత సరికాదులంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి



**లక్ష్మీదేవిపల్లి, మే 11 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు కేంద్రంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ బంజారా సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ హాజరై మాట్లాడారు. ఏవేవో హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలల కాలం గడుస్తున్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రెడ్డి రాజ్యంలో లంబాడీలకు సముచిత స్థానం ఇవ్వడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని లంబాడి సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం వేదికగా రెడ్డి రాజ్యంపై లంబడోళ్ళ లడాయి షురూ చేస్తామని చెప్పారు. త్వరలో కొత్తగూడెంలో వేలాది మందితో బహిరంగ సభ, ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ జిల్లాలో ఏజెన్సీ చట్టాలపై సామాన్య గిరిజనుడు ప్రశ్నిస్తే అక్రమ కేసుల్లో ఇరికించి జైళ్ళకు పంపిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను తిప్పి కొడతామని అన్నారు. బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్లో ఓ గిరిజనుడి ఇంటి ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామంటూ అక్కడ కొంతమంది దాడులకు దిగుతున్నారని చెప్పారు. అంబేద్కర్ మహానుభావుడి విగ్రహ ఏర్పాటుకు కులాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని తెలిపారు. అలాగే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు పేరుతో గిరిజన తండాల పేద ప్రజలకు ఉపాధి హామీ పథకం లేకుండా చేస్తున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే పోడు భూములపై మొదటి సంతకం చేస్తామని చెప్పిన హామీ ఏమైందని దేవా చేశారు. జిల్లాలోని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అగ్గిపుట్టిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నందిని భాయ్, రాష్ట్ర నాయకులు లావుడియా సత్యనారాయణ నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజావత్ రవికుమార్ నాయక్, రాష్ట్ర విద్యార్థి భాగం బోడ శ్రీనివాస నాయక్, రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిమిషం ఆలస్యమైనా నోఎంట్రీ...

- రెండు గంటల ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి
- జిల్లాలో 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- జిల్లా కో ఆర్డినేటర్, ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 11 - ప్రభాతవార్త:** పాలీసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కో ఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 11 పరీక్షా కేంద్రాల్లో 3352 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. కొత్తగూడెంలో ఆరు, భద్రాచలంలో2, మణుగూరు 3 కలిపి మొత్తం 11 కేంద్రాలు ఏర్పాటు చేశామని, మొత్తం 11 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయని చెప్పారు. ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని, విద్యార్థులు పరీక్ష సమయం కంటే రెండు గంటలు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, మద్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని చెప్పారు. పరీక్షకు హాజరయ్యే వారు హెచ్‌బీ పెన్సిల్, ఎరేసర్, షార్ప్‌నర్, పెన్ను, పరీక్ష హాల్ టిక్కెట్ తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. ఏ విదమైన ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించమన్నారు. కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ కాలేజీలో 500 మంది, రామచంద్ర డిగ్రీ కాలేజీలో 240 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 345 మంది, అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కాలేజీలో 263 మంది, ప్రియదర్శిని డిగ్రీ కాలేజీలో 240 మంది, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 400 మంది, భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అటానమస్ బ్లాక్‌లో 360 మంది, సైన్స్ బ్లాక్‌లో 259 మంది, మణుగూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200 మంది, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 24 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 198 మంది పరీక్షకు హాజరుకానున్నారని చెప్పారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్ష రాయాలని అన్నారు.

# పార్టీ విస్తరణకు సిపిఐ శ్రేణులు కృషి చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం టౌన్, మే 11 - ప్రభాతవార్త:** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేవిధంగా కృషి చేయడం ద్వారా పార్టీ విస్తరణకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలనీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికవర్గానికి, పేదప్రజలకు అనునిత్యం సేవలందించేది కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీనేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు అందించిన సేవల ఫలితంగాలో రోజురోజుకు జనాదరణ పెరుగుతుందని అన్నారు. కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని, ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం టౌన్, మే 11 - ప్రభాతవార్త:**



స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో మదర్స్ డే సందర్భంగా జంజర్ల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలిని, మొదటి గురువని పేర్కొన్నారు. మాతృశక్తి లేనిదే సమాజం లేదని,. మహిళా శక్తి లేకుండా దేశ అభివృద్ధి జరగదని, తల్లుల అభివృద్ధే కుటుంబాల అభివృద్ధి, అదే దేశ అభి వృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కనిపెంచిన తల్లిదండ్రులు మరువవద్దని, వారిని కడదాకా కంటికిరెప్పలా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాపు సీతాలక్ష్మి, నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# హైదరాబాద్‌లో ఐఎన్టీయూసీ కోర్ కమిటీ సమావేశం

**రుద్రంపూర్, మే 11 - ప్రభాతవార్త:**




సింగరేణి కోల్డ్ మేన్స్ లేబర్ యూనియన్ ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్రకనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన హైదరాబాదులోని నారాయణగూడ ఐ ఎన్ టి యూ సి ఆఫీసులో రెండు రోజులు కోర్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో సింగరేణి గని కార్మికులు ఎదుర్కొంటున్న పలు పెండింగ్ సమస్యలపై చర్చ జరిగింది. ప్రధానంగా సొంత ఇంటి పథకము అమలు కోసం, పెర్క్స్ పై ఉన్న ఆదాయపన్ను మాఫీ గురించి., కార్పొరేట్ మెడికల్ బోర్డు మార్పు, మెడికల్ అటెండెన్స్ నిబంధనలో సవర, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యల పరిష్కారం, హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, సింగరేణి కంపెనీలోనే ఐటి కంపెనీ స్థాపన, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు, 3.700 కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్ అదాలత్ నిర్వహించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌కు మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారు. మరుసటి రోజు తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డిని, జన ప్రసాద్ బృందము, కోర్ కమిటీ సభ్యులు కలవడం జరిగింది. కార్మికుల సొంతింటి పథకం పై వారికి వివరించగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు. జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్. వైస్ ప్రెసిడెంట్స్ రజాక్, పితాంబరావు. బ్రాంచ్ సెక్రెటరీ లలిత లక్ష్మి, సెక్రటరీలు పరమేష్ యాదవ్, చిలుక రాజయ్య, డేవిడ్ రాజ్, సీతారామరాజు, రాయమల్లు పాల్గొన్నారు.

# కుంచం సైదులు వివాహానికి హాజరైన మంత్రి పొంగులేటి...



**రుద్రంపూర్, మే 11 - ప్రభాతవార్త:** పీవీకే 5 లో క్లర్క్ సైదులు వివాహం తల్లాడ మండలం మల్లారం గ్రామంలో ఆదివారం జరిగింది.ఈ వివాహానికి రాష్ట్రా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ వారి మిత్ర బృందం తో కలసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమం లో బుటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య డేవిడ్ రాజు, నాగేశ్వరావు, నాగార్జున, రాంబాబు,జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలి

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం**



**పాల్వంచ టౌన్, మే 11 – (ప్రభాతవార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంజూరు చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పైప్ లైన్, వాటర్ ట్యాంక్ లు తదితర అభివృద్ధి పనులను సక్రమంగా వినియోగించి నాణ్యతతో నిర్మించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం అన్నారు. గ్రామాలలో నిర్మాణం చేపట్టిన, ఇంకా నిర్మాణం చేయాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు దంతెల బోర, దంతెలబోర ఎస్సీ కాలనీ, సంగం ,ఒడ్డుగూడెం, నారాయణరావుపేట, నాగారం, జగన్నాధపురం,బసవతార కాలనీ, సోముల గూడెం, లక్ష్మీదేవిపల్లి, రేగులగూడెం, తుమ్మలగూడెం, ఉల్వనూరు, మందెరికలపాడు, మొండికట్ట ,కిన్నెరసాని, యానం బైలు, పునుకుల, పుల్లాయి గూడెం, ప్రభాత్ నగర్, పాండురంగాపురం, సూరారం తదితర గ్రామాల్లో. సిపిఐ నేతలు సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించి ఇంకా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అనునిత్యం ప్రజల కోసం అలుపెరుగని కృషి చేస్తూ... కొత్తగూడెం నియోజకవర్గానికి ఎక్కువ నిధులను రాబట్టి గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్, మే 11 – (ప్రభాతవార్త):**





కనకదుర్గ దేవస్థానం ఆదివారం సందర్భంగా పెద్దమ్మతల్లిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచి కాక జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కలను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థాన ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు తగిన ఏర్పాట్లు చేశారు.

**- భక్తులకు మజ్జిగ వితరణ**

కనకదుర్గ దేవస్థానంలో దాతలు సామినేని రమేష్, లక్ష్మీకుమారి దంపతులు, అత్తులూరి రాంబాబు, ధనలక్ష్మీ దంపతులు, మరకల నర్సింహారెడ్డి రాధ దంపతులు, తిరుమలావారి ,లక్ష్మీ దంపతులు, వేణు, రేఖ దంపతుల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను పాలకమండలి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, శనిగరపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్‌లు పర్యవేక్షించారు. ఈ నెల 12వ తేదీ సోమవారం దేవాలయంలో ఛండీహోమం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. హోమంలో పాల్గొనే వారు రూ.2516 చెల్లించి టిక్కెట్ పొందాలని చెప్పారు. పూర్తి వివరాలకు 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# యువత క్రీడలతోనే స్నేహ బంధాలు ఏర్పడతాయి

**- సిపిఐ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసిన జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



**ఆళ్లపల్లి మే 11 ప్రభాతవార్త:**

క్రీడలు యువతకు మానసిక ఉత్సాహాన్ని శరీర ధృఢత్వాన్ని పెంపొందించడం యువతకు స్నేహ సంబంధాలు కలుగుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ యూత్ ఆధ్వర్యంలో మల్లుపురి శేఖర్ స్మారకార్థకంగా ఆదివారం ఏర్పాటుచేసిన రెండు మండలాల సంబంధించి ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా గెలుపొందిన ఆరేప్ ఏ లెవెన్ టీం కు 20000 ప్లస్ షీల్డ్ ద్వితీయ బహుమతిగా గెలుపొందిన సంపత్ నగర్ టీంకు 15000 ప్లస్ షీల్డ్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అవుతుందని మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో 38 జట్లు పాల్గొని స్నేహపూర్వకంగా ఆటలు ఆడారని వారందరికీ మొదటి బహుమతి గెలుపొందిన ఆళ్లపల్లి టీంకు ద్వితీయ బహుమతి గెలుపొందిన సంపత్ నగర్ టీంకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని వారన్నారు..అలాగే ఈ క్రికెట్ టోర్నమెంట్ కి సహకరించిన వ్యాపారస్తులకు యువతకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. యువత విద్యతోపాటు క్రీడలలోను ముందుండాలని క్రీడలు ఆడటం వలన మానసిక శరీర దృఢత్వం తో పాటు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని మెరుగుపరుస్తాయని అలాగే స్నేహ సంబంధాలు ఏర్పడతాయని ఆటలలో గెలుపు ఓటములు సాధ్యమేనని స్నేహపూర్వకంగా ఆటలు ఆడుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు అబ్బు నాగేశ్వరరావు బూరుగడ్డ రాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మండల సహా కార్యదర్శి కొమరం హనుమంతు నరేడ్ల రాంబాబు విజ్జి పగడయ్య కో ఆప్షన్ సభ్యులు ఎస్కె రహీం తదితరులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ, ఎమ్మెల్యే

**దమ్మపేట రూరల్, మే 11 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని చిన శెట్టి సత్యనారాయణ కుమారుడు శశి కుమార్ రిసెప్షన్ వేడుకలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చిన శెట్టి చిట్టిబాబు, చిన శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, చామర్తి గోపి శాస్త్రి, కక్కిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా బాల పెద్దమ్మతల్లి కొలువులు



**ములకలపల్లి మే 11 ప్రభాతవాత :**

కన్నుల పండగ అంగరంగ వైభవంగా బలపెద్దమ్మ తల్లి కొలువులు ఆదివారం ముగిసాయి.మూడు రోజుల పాటు నిర్వహించిన బాల పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామములో ఈసం వెంకన్నపార్వతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు.మొదటి రోజు మైలపట్నం,గంపజతీర కార్యక్రమం నిర్వహించారు.రెండోరోజు సరువులు పందిరెక్కి గద్దె నెక్కుట, ముడవరోజు నిప్పులు గుండాలు దిగారు.అనంతరం భక్తులు మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో పూజారి మొగిలి నాగేశ్వరరావు, ఆలయ పూజారి ఈసం వెంకటేశ్వర్లు, పార్వతి, రాజారావు, బాలరాజు, చంటిబాబు, రాంబాబు, నగేష్, తాటి రాము, రామకృష్ణ, హరీష్, ఈసం శ్రీను, వెంకటలక్ష్మి, వెంకటరమణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో వ్యాపారవేత్త శ్రీనివాస్ చౌదరి జన్మదిన వేడుకలు..



**కొత్తగూడెం టౌన్, మే 11 – (ప్రభాతవార్త):**

కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా డైరీ రంగంలో పేరు మోసిన వ్యాపారవేత్త దొడ్ల మిల్క్ కొత్తగూడెం డిస్ట్రిబ్యూటర్ రామవరం ప్రాంతానికి చెందిన కే శ్రీనివాస్ చౌదరి 52 వ జన్మదిన వేడుకలు కొత్తగూడెంలో గల స్నేహలత సంధ్యలత అనాధ వృద్ధాశ్రమంలో కుటుంబీకులు స్నేహితుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాస్ చౌదరి అనారోగ్య కారణంగా చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో శ్రీనివాస్ స్నేహితుడు మహేష్ తన మిత్రుడు పుట్టినరోజు సందర్భంగా నిరాశరులైన వారికి అనాధ ఆశ్రమంలో భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అనాధ పిల్లలతో కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అంతేకాకుండా శ్రీనివాస్ పూర్తి ఆరోగ్యంతో కోలుకొని తిరిగి రావాలని ఆశ్రమ వాసులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఏనుగుల శ్రీనివాస్, నాయకులు వెంకట్ జాషువా తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన సంజీవ్ నాయక్

*బయ్యారం,ప్రభాత వార్త, మే 11.*



మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఎచ్ పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ బానోత్ గోపాల్ తల్లి బానోత్ సుక్కి అనారోగ్యంతో ఈ మధ్యకాలంలో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ నాయక్ ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు రాజ్యా ,బాలు,హనుమాన్,కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వీరు నాయక్, లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమార్ జాధవ్,టీఎస్ టిటిఎఫ్ కొత్తగూడెం జిల్లా నాయకులు మోహన్ రాథోడ్, బాలకృష్ణ, శివాజీ,సాయి,రవి, దేవేందర్, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## నేటి (సోమవారం) ప్రజావాణి రద్దు

### కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

మే 12వ తేదీన (సోమవారం) జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడేనేడొక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని గమనించి గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని కమిషనర్ కోరారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం

### జిల్లా నాయకులు బాణాల. రాజన్న

*మరిపెడ మే 11 ప్రభాతవార్త:*




నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా నాయకులు బాణాల. రాజన్న పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలం లోని ఆనెపురం గ్రామంలోని వ్యవసాయ కూలీలతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ!కేంద్రం లో మూడవ సారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని,కార్మిక సంఘాల హక్కుల ను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తుందని అన్నారు. ఎనిమిది గంటల పని విధానాలను రద్దు పరిచి, 12 గంటల పని విధానం తేవడానికి చేస్తున్న కుట్రలను కార్మికులు, కర్షకులు,ప్రజలు తిప్పి కొట్టేందుకు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పఠాన్ ఇమాన్ సాబ్, నజియా, సలీమా, రామన్న, పిచ్చమ్మ మల్లికాంబ, జ్యోతి, సుజాత ,మమత, సురేష్ తదితరులు ఉన్నారు.

## సాహిత్య పురస్కారం గ్రహీతకు ఘనసన్మానం

*మహబూబాబాద్ బ్యూరో, మే11 ప్రభాతవార్త:*



శ్రీశ్రీ కళావేధిక ఆద్వర్యంలో ఈనెల10, 11వ తేదీలలో ఏలూరు పట్టణంలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో సింధూరం అనే కవితా గానం చేసినందుకు గాను సాహిత్య పురస్కారం అందుకున్న సంకెపల్లి శ్రీనివాసరెడ్డికి ఘనసన్మానం చేశారు. ఈసందర్బంగా సాహిత్య పురస్కారం గ్రహిత సంకెపల్లి శ్రీనివాసరెడ్డిని శ్రీశ్రీ కళావేధిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, గజల్ శ్రీనివాస్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటో అందించారు. శుభోదయం సాహజత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ కార్యవర్గం అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వభూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-ఆక్రమించుకున్న భూమిని స్వాదీనం చేసుకోవాలి**

**-ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అద్యక్షులు గుగులోత్ భీమానాయక్**

*మహబూబాబాద్ బ్యూరో, మే11 ప్రభాతవార్త:*

జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న సర్వేనంబర్లు



107, 110లో 1.34గుంటలతో పాటు గ్రీన్‌ల్యాండ్, ప్రవేటు ల్యాండ్,లను ఓం నారాయణ లోయ ఆక్రమించుకున్నట్లు ఆరోపిస్తు కఠిన చర్యలు తీసుకోవాలని, 100కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని వెంటనే స్వాదీనం చేసుకోవాలని లంబాడ హక్కుల పోరాట సంఘం(ఎల్ హెచ్‌పిఎస్) రాష్ట్ర అద్యక్షులు గుగులోత్ భీమానాయక్ డిమాండ్ చేశారు. లంబాడ హక్కుల పోరాట సంఘం ఆద్వర్యంలో ఆదివారం జాతీయ ఎస్సి, ఎస్టి కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సెన్ నాయక్‌కు వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ భూమిని అప్పనంగా దోచుకొని ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ నెలకు కోట్లరూపాయలు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకొని ఆభూమిలో ప్రభుత్వ గురుకులాలు, ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని సూచించారు. జిల్లా ఉన్నతాధికారులకు ఈవిషయమై ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. భూకబ్జాదారులపై ప్రభుత్వం చర్యలు చేపట్టెవిధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు రాందాస్ నాయక్, శంకర్‌నాయక్, భీముడు నాయక్, మోహన్ నాయక్, అనిల్, తదితరులున్నారు.

## తాటిచెట్టుపైనుండి పడి గౌడన్న మృతి

నెల్లికుదురు,మే 11, ప్రభాతవార్త

తాటిచెట్టుపైనుండి పడి గౌడన్న అక్కడిక్కడే మృతిచెందిన విషాద సంఘటన మండలంలోని ఆలేరు గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే....మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన చీకటి ప్రభాకర్‌గౌడ్ (49) రోజువారి మాదిరిగానే ఆదివారం సాయిత్రం కల్లు తీయడానికి తాటిచెట్టు ఎక్కి కల్లుగీస్తున్న సమయంలో ప్రమాధవశాత్తు మృతుడు ప్రభాకర్ నడుంచుట్టు ఉన్న మోకు ఉడిపోవడంతో అదపుతప్పి కిందపడటంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు స్ధానికులు తెలిపారు.కాగ మృతునికి బార్య,ఇద్దరు కుమార్తెలు,ఓ కుమారుడు ఉన్నారు.




## టీజి ఈఎపి సెట్లో బోనకల్ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

బోనకల్, ప్రభాతవార్త :




టీఎస్ ఈఎపీ సెట్‌లో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఈ ఏపీ సి ఈ టి ఫలితాలను ప్రకటించింది. అగ్రికల్చర్ విభాగంలో పి అభిరామ్ 17,208 ర్యాంకును సాధించాడు. వై సాయిరమ్య 20,613 ర్యాంకును సాధించి మొదటి రెండు స్థానాలలో నిలిచారు. ఇంజనీరింగ్ విభాగంలో వై అఖిల 29,211 ర్యాంకును సాధించింది. ఏ మనోజ్ 29,658 ర్యాంకును సాధించి మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. అగ్రికల్చర్ విభాగంలో పదిమందికి ఎనిమిది మంది క్వాలిఫై అయి 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 22 మందికి 16 మంది క్వాలిఫై అయ్యారు. 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ, అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు అభినందించారు. ఇటీవల ఇంటర్ ప్రామా ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి కళాశాల పేరును నిలబెట్టారు.

## ప్రపంచంలో తల్లిని మించిన యోధులు ఎవరూ లేరు

**- కొమ్మినేపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ధరావత్ మాన్సింగ్**

కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:



ప్రపంచంలో తల్లిని మించిన యోధులు ఎవరూ లేరని కామే పల్లి మండలం కొమ్మినేపల్లి ఈ జీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ధరావత్ మాన్సింగ్ అన్నారు. మాతృభాష దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఆదివారం తన తల్లి ధరావత్ పరంగిణి పాదాలను కడిగి ఆశీర్వాదం తీసుకున్నారు. మదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాన్సింగ్ మాట్లాడుతూ అమ్మ ప్రేమకు సాటి ఎవరూ లేరన్నారు. పదాలు తెలియని పెదవులకు అమృత వాక్యం అమ్మ... ఆమె చల్లని ఒడిలో మొదలైంది ఈ జన్మ అని అన్నారు.ప్రతి ఒక్క రూ తమ తల్లిదండ్రులను గౌర వించాలని కోరారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



కారేపల్లి మే 11 ప్రభాతవార్త:

కారేపల్లి భారత్ నగర్ కాలనీకి చెందిన వేమూరి వెంకన్న (53) వడదెబ్బతో ఆదివారం మృతి చెందాడు. ఇటీవల అనారోగ్యానికి గురైన వెంకన్న.. ఆదివారం ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో వడదెబ్బకి మృతి చెందాడు. వెంకన్న సింగరేణి తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వర్తించాడు. మృతుడికి భార్య సుశీల, ఒక కుమార్తె , ఒక కుమారుడు ఉన్నారు.

# కుశించుకుపోతున్న శెనెగకుంట..!!?

-మండలకేంద్రంలో యథేచ్ఛగా ఆక్రమణల పర్వం

-రూ.కోట్ల విలువైన భూమిపై డేగల కన్ను

-అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..?

-చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు..!

-తక్షణమే చర్యలు తీసుకోవాలి

-శెనగకుంట ఆక్రమణలపై కదలికలేని అధికారులు

-అదే అదునుగా పాగా వేస్తున్న కబ్జారాయుళ్లు

**కూసుమంచి, మే 11 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలకేంద్రంలోని శెనెగకుంట రోజురోజుకూ కుశించుకుని పోతుందనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు. శెనెగకుంట ఖమ్మం, సూర్యాపేట ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న చిన్న కుంట. ఈ కుంట విస్తీర్ణం రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 201లో 37 ఎకరాల, 15 గుంటలు. ప్రస్తుతం ఈ కుంట విస్తీర్ణం 20 నుంచి 22 ఎకరాలు కూడా ఉండదంటే నమ్మాలి. ఈ కుంట ఆనుకుని ఉన్న రైతులు, తమ భూములకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ కుంటలో గత పదిహేను సంవత్సరాలుగా ఏడాదికి కొంత, ఏడాదికి కొంత ఆక్రమించుకుంటూ వచ్చారనేది వాస్తవం. మరి ఇంత జరుతుగున్నా నీటిపారుదల శాఖ అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు కానీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వెనుక ఆంతర్యమేందో అర్థం కాని, అంతుపట్టని విషయం. ఇంతజరుగుతున్న క్రమంలో ఇటీవల కాలంలో మండలకేంద్రంలో పేరుపొందిన వ్యాపారి సుమారు 30 గుంటల శెనెగకుంట భూమి ఆక్రమించాడని ఆరోపణలు వచ్చాయి. దీంతో రెవెన్యూ అధికారులు సదరు భూ యజమాని భూమి సర్వే చేసి ఆక్రమించిన భూమి వదిలేసి హద్దులు గుర్తించారు. అయితే రాజకీయ అండదండలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి అనుచరులమని చెప్పుకుంటూ మండలకేంద్రంలో బడా వ్యాపారిగా పేరు పొందిన వ్యక్తి తననెవరూ ఏమీ చేయలేరని, అధికారులు గుర్తించిన హద్దు రాళ్లను పెకిలించి తీసిపారేసి, మరలా తాను ఎంతవరకైతే ఆక్రమించదలచాడో అక్కడే రాళ్ల పాతించాడు. దీంతో స్థానిక ప్రజలు శెనెగకుంట ఆక్రమణలు తొలగించి, హద్దులు గుర్తించి, కబ్జాకు గురికాకుండా చూడాలని సంబంధిత అధికారులను, మంత్రి పొంగులేటిని కోరుతున్నారు.

**-ఆక్రమణలో ఎవరున్నా చర్యలు తీసుకుంటాం..**

**-ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీ**

శెనెగకుంట ఆక్రమణలపై ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీని వివరణ కోరగా శెనెగకుంట విషయంలో మా సిబ్బంది రెవెన్యూ హద్దులు గుర్తించాం. ఇంకా కొంత తేల్చాల్సి ఉంది. నీరు ఉండడంవల్ల వెళ్లలేక పోయాం. నీటి పారుదలశాఖ అధికారులు ఎఫ్టీఎల్ (ఫుల్ ట్యాంకు లెవెల్) ఎక్కడవరకు తేల్చితే...ఆ ప్రకారం రెవెన్యూ హద్దులలోకి ఎవరైనా, ఎంతటివారైనా ఉంటే వెంటనే స్వాధీనం చేసుకుంటాం. ఎఫ్టీఎల్ పరిధి తేల్చేటప్పుడు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని కబ్జాలను నివారిస్తాం.



# త్యాగాలకు చిరునామా ప్రకాశరావు కుటుంబం

-భవిష్యత్తు పోరాటాలకు సంస్మరణ సభలు నాంది పలకాలి

-కమ్యూనిజం అజరామరం, విశ్వ వ్యాపితం

-సుశీలమ్మ సంస్కరణ సభలో కూనంనేనిసుశీలమ్మకు ఘన నివాళి

**బోనకల్, ప్రభాతవార్త :**



తుదిశ్వాస వరకు పేదల పక్షాన నిలిచి అనేక పోరాటాలకు కేంద్ర బిందువుగా నిలిచిన తూము ప్రకాశరావు కుటుంబం త్యాగాలకు చిరునామాగా నిలిచిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. మధిర తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ పునర్ నిర్మాణంలో తూము ప్రకాశరావు చేసిన కృషి అజరామరమని ఆయన మరణానంతరం కమ్యూనిస్టు పార్టీకి దన్నుగా నిలిచిన సుశీలమ్మ ధన్యజీవి అని ఆయన తెలిపారు. ఇటీవల మరణించిన బోనకల్ మండలం రాయన్నపేట మాజీ సర్పంచ్ సిపిఐ నాయకురాలు తూము సుశీలమ్మ సంస్మరణ సభ ఆదివారం రాయన్నపేట గ్రామంలో జరిగింది. తోట రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా పేదల హక్కుల కోసం ముఖ్యంగా భూ పంపిణీ కోసం ప్రకాశరావు చేసిన పోరాటంతో అనేక మంది పేదలకు భూములు దక్కాయని ఆయన తెలిపారు. కలకోట చెరువుపై హక్కులు పేదలకు చెందాలని ప్రకాశరావు తుదిశ్వాస వరకు పోరాడారన్నారు. ఆయన అమరత్వం తర్వాత సుశీలమ్మ గ్రామ సర్పంచ్గా, సిపిఐ నాయకురాలిగా కమ్యూనిస్టు పార్టీకి దన్నుగా నిలిచారని ఆ అమర దంపతుల వారసత్వాన్ని కొనసాగిస్తూ వారి కుటుంబం కమ్యూనిస్టు పార్టీకి అండగా నిలవడమే కాకుండా విభిన్న రీతిలో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం, ఆదర్శనీయమని కూనంనేని తెలిపారు. ఈ సంస్మరణ సభభవిష్యత్తు పోరాటాలకు నాంది పలకాలన్నారు. మారిన రాజకీయాల నేపథ్యంలో చట్టసభల్లో అడుగిడేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి కానీ ప్రజల పక్షాన పోరాడటంలో కమ్యూనిస్టులే ముందు వరుసలో నిలుస్తున్నారని సాంబశివరావు తెలిపారు. అధికారం లేకపోతే అనేక పార్టీలు తెరమరుగయ్యాయని అధికారం ఉన్నా లేకున్నా 100 సంవత్సరాల నుంచి ప్రజల మధ్యలో అజేయంగా నిలిచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. సిద్ధాంత బలమే శతాబ్ద కాలంగా కమ్యూనిస్టు పార్టీని నిలబెడుతుందని కమ్యూనిజం అజరామరం, విశ్వ వ్యాప్తమని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ దాని ప్రజా సంఘాలు ఇప్పటికీ అలుపెరుగని పోరాటాలు చేస్తున్నాయని తెలిపారు. అధికారంలో లేకున్నా కమ్యూనిస్టులు తమ పక్షానే నిలుస్తున్నారని ఇందుకు సింగరేణి ఎన్నికల్లో గెలుపే నిదర్శనమన్నారు. పోరాట వారసత్వాన్ని కొనసాగించడమే సరైన నివాళి అని కూనంనేని తెలిపారు.

**-సమాజ చైతన్యం కోసం పోరాడేది కమ్యూనిస్టులే -తాతా మధు**

సమాజ చైతన్యం కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని బిఆర్ఎస్ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్ తెలిపారు. సుశీలమ్మ సంస్మరణ సభలో తాతా మధుసూదన్ మాట్లాడుతూ తూము ప్రకాశరావు ది చరిత్ర కలిగిన కుటుంబమని సౌకర్యాలు లేని రోజుల్లో ప్రకాశరావు నిర్వహించిన సేవ నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు.ప్రజల కోసమే ప్రాణాలు అర్పించారని ఆయన తెలిపారు. ఖమ్మంజిల్లాలో కమ్యూనిస్టుల కారణంగానే రాజకీయ చైతన్యం వచ్చిందని ఆయన అన్నారు. ప్రకాశరావు కుటుంబ సభ్యులు, మనువలు సేవా వారసత్వాన్ని కొనసాగించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ సభలో టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, వివిధ పార్టీల నాయకులు చిదిరాల వెంకటేశ్వరరావు, జమ్ముల జితేందర్రెడ్డి. చింతలచెరువు కోటేశ్వరరావు, బత్తినేని చారిటబుల్ ట్రస్టు నిర్వహకులు బత్తినేని ప్రకాష్, ప్రకాశరావు, సుశీలమ్మల కుమార్తెలు బత్తినేని నీరజ, పారా వనజ, వట్టికొండ చంద్రమోహన్, యంగల ఆనందరావు తదితరులు ప్రసంగించగా వేదికపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి, శింగు నర్సింహారావు, పోటు కళావతి, బెజవాడ రవిబాబు, తాటి వెంకటేశ్వరరావు, ఏపూరి రవీంద్రబాబు, కాంగ్రెస్ నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు, బత్తినేని నాగప్రసాదరావు, ఉమ్మనేని కోటయ్య, తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.





# ఎఫ్‌సెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల విజయదుందుభి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎప్ సెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ర్యాంకుల మోత మోగించి ప్రభంజనం సృష్టించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎంపీసీ విభాగం లో గుడుమను జ్యోత్స్న ప్రియ (2524ఈ06237) 5955 ర్యాంక్, మొహమ్మద్ సన తబస్సుమ్ (2525జే01028) 7283 ర్యాంకు, దాట్ల దివ్య దర్శిని (2522జీ03005) 10067 ర్యాంక్ కవురు జాహ్నవి 2526హెచ్05173) 12976 ర్యాంక్, బాజీ మోక్షిత (2521 హెచ్ 05090) 14998 ర్యాంక్, తలబత్తుల ఎస్ ఎస్ హెచ్ వంశీ ధర్ (2522 కె 02051) 15908 ర్యాంక్ సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. అదేవిధంగా బైపీసీ విభాగం లో ఒంటెద్దు గ్లోరీ (2511 హెచ్ 06440) 8994 ర్యాంకు, కుంజా సాయి పూజిత (2511 హెచ్ 01067) 12673, దాసరి స్రావిక(2513 జె 01104) 17611 ర్యాంక్ సాధించి సత్తా చాటారు. గత నెలలో ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 468 మార్కులుతో పాటు బైపీసీ విభాగంలో 438 మార్కులు సాధించి సత్తా చాటిన విషయం తెలిసిందే. ద్వితీయ సంవత్సర ఫలితాలలో 993 మార్కులు సాధించి రాష్ట్రంలోనే లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ సంస్థలు ఎంసెట్లో కూడా ఉత్తమ ప్రతిభను కనపరిచి ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో డైరెక్టర్లు మాగంటి రమేష్ బాబు, మాగంటి శ్రీనివాస వర ప్రసాద్ బాబులు మెమెంటో ఇచ్చి సత్కరించి మాట్లాడుతూ ... లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యార్థులు 60 మందికి పైగా ఎంసెట్ లో అర్హతను సాధించారని అన్నారు. అదేవిధంగా ఇంటర్లోను, ఎంసెట్ మరియు మెయిన్స్ లోను ఉత్తమ ప్రతిభను కనబరిచారని అన్నారు. ఇంటర్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ వెబ్సైట్ ఫలితాలలో ర్యాంకులు మాత మోగించడం గర్వకరమని అన్నారు. ఈ ఫలితాలు తమపై బాధ్యత మరింతగా పెంచాయని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ విజయానికి కారుకులైన విద్యార్థుల తల్లితండ్రులు ఉపాధ్యాయ సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షుడిగా ఎస్కే పాషా, కార్యదర్శిగా అజ్మీరా రామరవి

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా ఎస్కే పాషా, కార్యదర్శిగా అజ్మీరా రామ రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలంగాణ కేంద్ర 4వ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ కార్యదర్శి గంగాధర్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డివిజన్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో భద్రాచలం డివిజన్ 4వ తరగతి ఉద్యోగుల సంఘంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. అధ్యక్షులుగా ఎస్కే పాష, వెంకటేశ్వర్లు సహాయ అధ్యక్షులుగా, మల్లికార్జునరావు, రాజశేఖర్ ఉపాధ్యక్షులుగా, అజ్మీరా రామ్ రవి కార్యదర్శిగా, చంద్రశేఖర్, లక్ష్మణ్ సంయుక్త కార్యదర్శులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. భద్రాచలం డివిజన్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో 4వ తరగతి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.




# ఎఫ్ సెట్ ఫలితాల్లో హార్వేస్ట్‌కు అగ్రశ్రేణి ర్యాంకులు





**ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖవారు ఆదివారం విడుదల చేసిన ఎప్ సెట్ ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి ర్యాంకులు సాధించినట్లు ఖిహార్వేస్ట్ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపారు. ఈ ఫలితాల్లో తమ కళాశాల నుండి ఇంజనీరింగ్ విద్యకుగానూ 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష వ్రాయగా, బి. సాయిచరణ్ 77వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. బి.సిద్దార్థ 193వ ర్యాంకు, ఎన్.రాఘవేంద్ర నవనీత్ 265వ ర్యాంకు, డి. శ్రీనివాస్ గౌతమ్ది 336వ ర్యాంకు, ఎమ్. నాగయశ్వంత్ 448వ ర్యాంకు, ఆర్.వెంకటసాయి వర్షిత్ 724వ ర్యాంకు, ఎన్.సి.హెచ్. యశ్వంత్ సాయి 958 ర్యాంకులు సాధించారని వారు వివరించారు. ఎం.పి.సి విభాగంలో 5వేల లోపు 20 మంది, 10వేల లోపు 26 మంది, 20వేల లోపు 50 మంది ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరీలలో 30వేల లోపు ర్యాంకు సాధించిన 69 మంది టాప్ కళాశాలల్లో సీటు సాధించే అవకాశం ఉందన్నారు. తమ కళాశాల నుండి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 95శాతం మంది ఇంజనీరింగ్ విద్యనభ్యసించుటకు అర్హత సాధించడం జరిగిందన్నారు.బై.పి.సి విభాగంలో జి. రాణి ఉమాఅలేఖ్య 120వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. తదుపరి టి.డి.వి.ఎస్.ఎస్. నయమంజలి 161వ ర్యాంకు, బి. భార్గవి 202వ ర్యాంకు, ఎం.డి. అనిష ముష్కాన్ 232వ ర్యాంకు, సరోజ్ రాజ్ పురోహిత్ 384వ ర్యాంకులు సాధించారన్నారు.ఆదివారం ఖిహార్వేస్ట్ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతిరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఎఫ్ సెట్ ఫలితాలలో కృష్ణవేణి విజయఢంకా

**ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త:**

ఎఫ్ సెట్ ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయఢంకా మ్రోగించారు . జేఇఇ మెయిన్స్, ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన విద్యార్థులు, ఆదివారం ప్రకటించిన తెలంగాణ ఎప్ సెట్ లోను తమ ప్రతిభ కనబర్చారు. వై గీతికా శ్రీ 297, మణిచంద్ర సాయి 558, కోమలి 969, సిరి మహాలక్ష్మి 974, మహేష్ బాబు 1899, జ్యోత్స్న 2317, శి భార్గవి 2387, అబ్దుల్ 2548, 2 3019, 3182, సీతారామకృష్ణ 4828, హాసిని 4890, గి దినేష్ 4924, నవ్య శ్రీ 5411, భావన 5439, స్వప్నిక 5524, కరుణ శ్రీ 5556 గ్యాన మహేశ్వర్ 5722, సాయి సంజన 6442, సుహాస్ 6564, సాయి నిత్విక 6611 సాధించారు. బుశ్ర 7053, మహాతేజ 7353, పాల్ జాషువా 7728, నిఖిలేష్ 7800, 8075, 8175, లి 8360, సామియా సామర్ 8538, వివేక్ 8779, రోహిత్ గని 8945, అ ఖిల 8979, భరత్ 9163, కృష్ణవేణి 9514, ప్రవీణ 9519



ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వర్ రావు , యార్లగడ్డ వెంకటేశ్వర రావు , ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య , అకాడమిక్ డీన్ ఏలూరి వంశికృష్ణ , ఏవో నిరంజన్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# సీతారామ, పాలేరు లింకుపై స్పష్టత ఇవ్వాలి..

- సమీక్షలకే పరిమితమవుతున్న మంత్రులు
- నూకల పేరుతో ధాన్యంలో భారీ కోతలు
- అన్యాయం సమావేశంలో రాష్ట్ర రైతు సంఘం నేతలు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

సీతారామ ప్రాజెక్టు కెనాల్ ను పాలేరుకు అనుసంధానం చేసే అంశంపై ఇప్పటివరకు ఒక స్పష్టమైన అడుగు పడలేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పేర్కొన్నారు. ముగ్గురు మంత్రులు సమీక్ష సమావేశాలు తప్ప అనుసంధానం అడుగు ముందుకు పడడం లేదు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు తో కలిపి ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు మరింత వేగంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్ లో మాది నేని రమేష్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్ మాట్లాడుతూ మంత్రులు సమీక్ష సమావేశాలు నిర్వహించడం తప్ప బడ్జెట్ లో నిధులు కేటాయింపులు మాత్రం చాలా తక్కువగా ఉన్నాయి అన్నారు. ప్రాజెక్ట్ ప్రధాన కెనాల్ పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ అనుసంధానం చేసే పనులు నిర్లక్ష్యం చేస్తే నీటి కరువును ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లాగా రబీ సీజన్ ధాన్యం క్వింటాక 67 కేజీ ల బియ్యం ప్రభుత్వం కి మిల్లర్ల అందించాలనే నిభందనలు వల మిల్లర్ల రబీ సీజన్ ధాన్యం నూకలు శాతం ఎక్కువ గా వస్తాయి గిట్టుబాటు కావడం లేదు అంటే, ధాన్యం తరుగు భారీగా తీసి రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు .



నూకల పేరుతో మిల్లర్ల రైతులు ధాన్యం క్వింటాళ్ల కు ఐదు నుంచి పది కేజీలు తరుగు పేరుతో కట్టింగ్ చేస్తున్నారు అన్నారు. రబీ సీజన్ ధాన్యం నుంచి ప్రభుత్వం రిటన్ బియ్యం ఖరీఫ్ సీజన్ కంటే తక్కువ తీసుకోవాలి తప్ప రైతుల ధాన్యం నుంచి ఐదు పది కేజీల తరుగు తీసుకునే అవకాశం ఇవ్వడం సరికా దన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా లో ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, గోడవర్తి నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, సహా కార్యదర్శులు రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్, మహిళా రైతు జిల్లా కో కన్వీనర్లు బొంతు సమత, గూడూరి ఉమా, తుళ్ళూరు రమేష్, మల్లెంపాటి రామారావు దొండపాటి నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, కుసుపూడి మధు తదితరులు పాల్గొన్నారు

# ఐలయ్యకు శ్రీశ్రీ కళావేదిక ప్రతిభ పురస్కారం

**ఖమ్మం కల్చరల్ మే 11 ప్రభాతవార్త:**



ఖమ్మంకు చెందిన ఉపాధ్యాయుడు కవి రచయిత పంజాల ఐలయ్యకు శ్రీ శ్రీ కళా వేదిక సాహితీ సంబరాల్లో ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. శ్రీ శ్రీ కళావేదిక ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక మహాసభలు ఏలూరులో ఈనెల 10,11 శని ఆదివారాలు వరల్డ్ రికార్డ్ 48 గంటలు నిరంతరంగా సాహిత్య సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో గతి తప్పిన గమ్యం అనే శీర్షికతో కవిత గానం సాహిత్యంలో తన ప్రతిభను గుర్తించి శ్రీ శ్రీ వి కళావేదిక ప్రతిభా పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజల్ శ్రీనివాస్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో సీఈవో శ్రీ శ్రీ కళా వేదిక ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ జాతీ యకన్వీనర్ కొల్లి రమావతి జాతి అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టీ పార్థసారథి చేతుల మీదుగా ఐలయ్యకు ప్రతిభ పురస్కార పత్రం మేమెంటో శాలువాతో ఘనంగా సత్కరించి అవార్డును అందజేశారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఐలయ్యకు సాహిత్యంలో ప్రతిభపురస్కారం లభించడంతో పలువురు సాహితీ వేత్తలు సాహితీ అభిమానులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# మొహిద్దిన్‌కు శ్రీశ్రీ కళావేదిక ప్రతిభా పురస్కారం...



**ఖమ్మం కల్చరల్ మే 11 ప్రభాతవార్త:**

జర్నలిస్టు, కవి మొహిద్దిన్ కు శ్రీశ్రీ కళావేదిక ప్రతిభా పురస్కారం లభించింది. ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు శ్రీ శ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలు శని, ఆదివారం లలో 48 గంటల పాటు ఏలూరులో జరిగాయి. ఈ మహోత్సవంలో ఆయన వనజీవి రామయ్య పై వనాల వెతుకులాట శీర్షికతో రాసిన కవితను రాసి చదివి వినిపించారు . కోటి మొక్కలకు పైగా నాటిన నిస్వార్థ జీవి వనజీవి పై , కవిత రాశి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజల్ శ్రీనివాస్ హాజరు కాగా శ్రీశ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి పార్థసారథి, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

# జిల్లాలో 3 వేల సభ్యత్వాల నమోదు లక్ష్యం

**- సభ్యత్వ నమోదు మణుగూరులో ముమ్మరం చేయాలి**

**- ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 11 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 3 వేల సభ్యత్వాలే లక్ష్యమని, వైశ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, సభ్యత్వ నమోదు మణుగూరులో ముమ్మరం చేయాలని, జిల్లాలో నిరుపేద వైశ్యలకు ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తామని, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి వాగ్దానం నిలబెట్టుకున్నానని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ అన్నారు. జిల్లా పరర్యటనలో భాగంగా మణుగూరు పట్టణంలోని అశోక్ నగర్ లో మణుగూరు మండల ఆర్యవైశ్య మహాసభ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు కడవెండి విశ్వనాథ గుప్త అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండేలా ప్రత్యేక కార్యచరణతో అడుగులు వేస్తున్నామన్నారు. నేను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని, వందకు వంద శాతం పూర్తి చేసి తీరుతానని తెలిపారు. జిల్లాలో సంఘం బలోపేతానికి శక్తి వంఛన లేకుండా కృషి చేస్తున్నామని, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని పూర్తి చేశామన్నారు. సంఘం శాశ్వత భవన నిర్మాణానికి పొలిటికల్ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు సొంత స్థలం వితరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆ స్థలంలో పెద్దల సలహాలతో అందరికీ అందుబాటులో ఉండేలా భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పది సభ్యత్వాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, దీంతోపాటు రూ.లక్ష గ్రూప్ ఇన్సూరెన్స్ అందజేయడం జరుగుతుందన్నారు. మణుగూరులో వరదల సమయంలో ఎంతో మందికి అండగా నిలవడం జరిగిందని గుర్తుచేసుకున్నారు. అనంతరం దారా రమేష్, కొదుమూరి కోటేశ్వరరావు, ఏలుగూరి నగేష్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ యెలుగూరి నగేష్, పొలిటికల్ జిల్లా చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, వైస్ ప్రెసిడెంట్లు దారా ధీరజ్, ఉడత రమేష్, పసుమర్తి శ్రీనివాస్, తల్లాడ ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శి బసవయ్య, ఇల్లందు నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షులు నరేంద్రుల అనుబాబు, ఆర్యవైశ్య మహాసభ మణుగూరు మండల అధ్యక్షులు చిత్తలూరు రమేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు దోసపాటి ధర్మారావు, మండల ట్రెజరర్ చిట్టూరి శేషు కుమార్, పట్టణ అధ్యక్షులు బండారు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




# భారత సాయుధ దళాలకు వేతన విరాళం



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 11:**

తమ ప్రాణాలను పణంగా పెట్టి భారత దేశ సరిహద్దులను కాపాడుతూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు మద్దతుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ లు, ఎమ్మెల్సీ లకు భారత సాయుధ బలగాలకు సహకారంగా తమ ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధి కి విరాళంగా ఇవ్వడం పై అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్టు అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడుతున్న దళాలకు ప్రతి ఒక్క భారతీయుడు మద్దతు తెలిపి అండగా నిలబడాలన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, తూము వీరరాఘవులు, నాయకులు భద్రారెడ్డి, ఆవుల రవి, బేతం బాబు, సామకూరి వెంకన్న, బారాజు సంపత్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు దిక్సూచి ఎర్ర జెండా

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 11:**

పేద ప్రజలకు అండగా ఎర్ర జెండా నిరంతరం , పని చేస్తుందని,వారి హక్కుల కోసం సిపిఐ పోరాడుతుంది అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు. ఆయన ఆదివారం సమితి సింగారం గ్రామంలో మాదాడి సురేష్ ప్రాంగ్నణ లో వేర్పుల నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు .పేద ప్రజలకు అండగా నిత్యం సీపీఐ పోరాటాలు కొనసాగించామని, మణుగూరు అభివృధి లో సీపీఐ పాత్ర మరువలేనిదని అన్నారు విపుల సింగారం ఖాళీ చేయించాలని, సింగరేణి అధికారులు మట్టి తీసుకొచ్చి ఉరు మిద పోయాలని చూస్తే కమ్యూనిస్టు పార్టీ అడ్డుపడి , పేద ప్రజల కోసం, గిరిజనుల కోసం పోరాడి ఊరును కాపాడిన చరిత్ర సిపిఐ పార్టీ దని అన్నారు. పేద ప్రజల కోసం ఎవరు పట్టించుకోరని, అధికారంలో వున్న లేకునా పేద ప్రజల కోసంసీపీఐ పార్టీ గా పని చేస్తున్నమన్నారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మవద్దని హితవు పలికారు. కమ్యూనిస్టు పార్టీ నీ కాపాడు కోవాల్సిన బాధ్యత మీ అందరి మీద ఉందన్నారు. గెలుపు ఓటములు సహజమని సిద్ధాంతం కోసం నైతిక విలువలు కట్టుబడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శులు జంగం మోహన్ రావు, దుర్గ్యాల సుధాకర్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య,జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్ సోందే కుటుంబరావు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు రుద్ర నాగరాజు ,మహిళా సమైక్య మండల అధ్యక్షు కార్యదర్శులు బోలగని సమ్మక్క దుబ్బాక నిర్మల, మాజీ వార్డు మెంబర్లు కమిటీ సత్యనారాయణ వజ్జా వెంకటేశ్వర్లు, ఎ ఐ టి యు సి కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు, పులిగల రమేష్, జక్కుల రాజబాబు, యనమల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక, మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు

**- తహసిల్దార్ అద్దంకి నరేష్**

**పినపాక ప్రభాత వార్త, మే 11:**



మండల పరిధిలో ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక, మట్టి రవాణా చేసినా, డంపింగ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ అద్దంకి నరేష్ హెచ్చరించారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్దంగా ఇసుక తరలింపు,విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీస్‌శాఖ సహకారంతో దాడులు నిర్వహిస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా ఉండడానికి చెక్ పోస్ట్ లు పెట్టినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇసుక, మట్టిని ట్రాక్టర్ యజమానులు గుట్టు చప్పుడు కాకుండా తోలుతున్నారని సమాచారం అందినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ నరేష్ తెలిపారు. అక్రమ రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు సైతం నమోదు చేస్తామన్నారు.ఆర్డీవో, మైనింగ్ అధికారుల అనుమతులు ఉన్నవారికి మాత్రమే ఇసుక రవాణా చేయడానికి, విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులకు పట్టా పొలాలు (భూములు) ఉన్నా కానీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాలుగు చక్రాల వాహనం ఉన్నవారికి తెల్ల రేషన్ కార్డు ఉంటే తీసివేస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా గురించి తెలిసిన వారు రెవెన్యూ,పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# పోలీసుల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 11:**



భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వాపురంలో గల హెవీ వాటర్ ప్లాంట్ లో మాక్ డ్రిల్ ను నిర్వహించడం జరిగింది. శనివారం హెవీ వాటర్ ప్లాంట్ నందు ఈ మాక్ డ్రిల్ ను నిర్వహించడం జరిగింది.ఏదైనా అత్యవసర సమయంలో మరియు ఆకస్మిక దాడి జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సందర్భానుసారంగా రక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి తెలియపరుస్తూ ఈ మాక్ డ్రిల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ రవీందర్ రెడ్డి వెల్లడించారు. భారజల కేంద్రంలో ఉద్యోగులు పనిచేసే చోట మరియు కాలనీలో నివసించే వారి కుటుంబాలు అత్యవసర సమయంలో అలారం సిస్టంను వినియోగించినప్పుడు పాటించవలసిన నియమ నిబంధనల గురించి వారికి వివరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ కమాండెంట్ అమిత్ కుమార్, ఎస్డిపిఓ మణుగూరు రవీందర్ రెడ్డి, అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ మధు ప్రసాద్ మరియు సిఐఎస్ఎఫ్ సిబ్బంది అశ్వాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు ప్రభాతవార్త:**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్యెలే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మణుగూరు,మండలంకి చెందిన 8 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 3,50 లక్షల విలువ గల సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నర్సంపేట, మే 11, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి నివేదికను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1969 తొలి దశ అప్పుడు ఏం జరిగిందో తెలియదని 2001 మలిదశ ఉద్యమము ప్రారంభ క్రమంలో యూనివర్సిటీలో ఉన్నత విద్య కోసం అభ్యసిస్తున్న సమయంలో నాటి తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి విభాగం నుండి యూనివర్సిటీలలో విద్యార్థులను, ప్రొఫెసర్లను, అధ్యాపకులను వివిధ సంఘాల ప్రజలను సమీకరించి ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జిల్లాల వారిగా మండలాల వారిగా గ్రామాల వారిగా ప్రజలతో మమేకమై ప్రజలను చైతన్యం చేసి 1969లో తెలంగాణ రాలేదని 2001లో మలిదశ ఉద్యమం తీవ్రతరం చేస్తేనే తెలంగాణ వస్తదని ప్రజలను చైతన్య పరుస్తూ ఊరువాడ తిరిగి ప్రజలతో మమేకమై



తెలంగాణ రాష్ట్రం కోసం ఉన్నత విద్యను ఉద్యోగులను త్యాగం చేసిన తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పాటుపడ్డామని ఇదే క్రమంలో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఉద్యమం ఉధృతమై రాష్ట్రం వచ్చిందని దీంతో తెలంగాణ ఉద్యమకారులు ఉన్నత విద్యను అభ్యసించినటువంటి విద్యావంతులు సామాన్యుల జీవన విధానములు మార్పు వస్తుందని భావించామని అయితే గత 12 సంవత్సరాల పరిపాలించిన ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ సాధన కొరకు పనిచేసిన ఉద్యమకారులకు గుర్తింపు అర్హులైన వారందరికీ ఉద్యోగాలు ఇస్తామని ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు ఇల్లు నిర్మాణం చేపట్టిస్తామని హామీ ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల ఊసే లేదని ఇకనైనా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారుల ఊసే లేదని ఇకనైనా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ వంజాల వెంకటగౌడ్, ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీనారాయణ, తౌటు రమేష్, ఉద్యమకారుల ఐక్యవేదిక లీగల్ సెల్ నీలం శ్రీధర్‌రావు, జిల్లా బాధ్యులు సంగెం మహేందర్, నర్సంపేట డివిజన్ బాధ్యులు ఏరుకొండ సదానందం, నర్సంపేట మండల బాధ్యులు, కొరై గవర్‌సింగ్, చెన్నారావుపేట బాధ్యులు జాను, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, మే 11, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త సమ్మెను గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ వ్యాపారస్తుల ప్రయోజనాలను కాపాడుతూ పేద ప్రజలను దగా చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధిహామీ పథకం నిధులు తగ్గిస్తూ పనిదినాలను తగ్గిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఉపాధి కల్పించే బాధ్యతను చెరువు పూడిక



పనులు చేయకుండా నియంత్రణ విధించాలన్నారు. ఉపాది హామి పథకంకు నిధులను సరైన సమయంలో విడుదల చేయడం లేదన్నారు. పనిచేసిన కూలీలకు ప్రతి 15 రోజులకు ఒసారి చెల్లించాల్సిన కూలి డబ్బులు రెండు మూడు రోజులు అయినా రావడం లేదన్నారు. దేశంలో వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో ఉందని సంక్షోభం నుంచి వ్యవసాయాన్ని గట్టెక్కించడం కోసం డా.స్వామినాథన్ కమీషన్ చేసిన సిఫార్సులను అమలు చేయకుండా వ్యవసాయాన్ని కార్పొరేట్ వ్యాపారస్తులు స్వాధీనం చేసుకునే విధంగా చేస్తున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పుచ్చకాయల నర్సింహారెడ్డి, రైతు సంఘం నాయకులు పల్లె నర్సింహారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, పాల్గొన్నారు.

# అన్నదాతల పొట్టకొడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఖానాపురం, మే 11, ప్రభాతవార్త

వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోలపట్టి రైతుల పొట్టకొడుతున్నారని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గతంలో గత ప్రభుత్వ హయాంలో మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, అర్హత గల సొసైటీల ద్వారా, ఎఫ్‌పివో వరపతి సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించడం జరిగిందని కానీ నేడు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు వారిలో సంఘం పేరు పెట్టి స్థానిక ఎమ్మెల్యే దొంతి సిఫారసు లెటర్‌తో జిల్లా స్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి కొనుగోలు సెంటర్ల పేరుతో మిల్లర్లతో కుమ్మక్కై రైతులను తరుగు పేరుతో మోసం చేస్తున్నారని అందుకు నిదర్శనం నిన్న జరిగిన ఐదుగురు బాలుతండా రైతుల వరి ధాన్యంను సెంటర్ ఇంచార్జిలు నలుగు కిలోలు అదనంగా తూకం వేసినట్టుగా బలవంతం పెట్టి సంఘం లెటర్ హెడ్‌పై 44 కిలోలకు బలవంతంగా రైతుల ద్వారా సంతకాలు పెట్టించుకున్నారని, ఈ విషయంపై తండాలోని



స్థానిక రైతులు న్యాయం జరగాలని మమ్మల్ని సంప్రదించడం కాంగ్రెస్ నాయకుల మోసాలకు నిదర్శనమని అన్నారు. ఈ విషయంపై విచారణకు అధికారులు రావడం జరిగిందని, సహకార సంఘాలు, ఎఫ్‌పివోలలో ఉన్నటువంటి కార్యవర్గాన్ని బెదిరించి సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ వర్గాన్ని కార్యవర్గంగా పెట్టుకొని కొనుగోలు సెంటర్ సాంక్షన్ చేసుకొని రైతులను తరుగు పేరా దోపిడి చేస్తున్నారని, వ్యాపారం చేసే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్ మండల పార్టీ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్, యూత్ నాయకుడికి కొనుగోలు సెంటర్ గ్రామ పార్టీ అధ్యక్షులకు కొనుగోలు సెంటర్ మంజూరు చేసి రైతుల కడుపుకొట్టి కార్యకర్తలకు జేబు నింపుతున్న స్థానిక ఎమ్మెల్యే అర్హత గల సహకార సంఘాలకు మ్యాక్స్‌కి ఎఫ్‌పివో సాంక్షన్ చేయకుండా అధికార పార్టీ నాయకులకు కట్టబెట్టి దోచుకొని గ్రామాలపై వదిలేయడం ఎమ్మెల్యేకు రైతుల గోస తగులుతుందన్నారు. రైతుల పండించిన వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోళ్లను వేగవంతం చేసేటువంటి స్థానిక అధికారులు రైతులకు సహకరించాలన్నారు. ఇట్టి కొనుగోలు సెంటర్లపై జిల్లా యంత్రాంగం స్పందించి అర్హత లేని సంఘాలను వెంటనే రద్దు చేస్తూ అర్హత గల సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె మౌలానా, వరుచూపి నరేంద్రమోడి, నాగార్జునరెడ్డి, ఆబోతు అశోక్, బూస అవోక్, బంధారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లెందు వార్త

### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ..

ఇల్లందు టౌన్, మే 11, ప్రభాతవార్త:



మండలంలోని లచ్చగూడెం గ్రామంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గంగమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు, స్థానిక నాయకుడు యుగేందర్, కుంజ కృష్ణ, అలేం వెంకటేశ్వర్లు, ఈసం సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో గంగ భవాని జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయండి

- జాలే శ్రీను యాదవ్

కామేపల్లి, మే 11 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం మద్దుల పల్లి గ్రామంలో మూడు రోజుల పాటు జరగనున్న గంగమ్మ జాతర వందుగను విజయవంతం చేయాలని జాలే శ్రీను యాదవ్ ఆదివారం కోరారు. ఈనెల 18 న సాయంత్రం గంపలతో వెళ్ల డం,19 న బోనాలు చెల్లించడం ,20 న వరద పాయసం కార్యక్ర మం జరుగుతుందని తెలిపారు. యాదవుల కులదైవం అ యిన గంగమ్మ తల్లిని నిత్యం పూజిస్తుంటారని,గంగమ్మ తల్లి ని శక్తివంతమైన గ్రామ దేవత గా భావిస్తారని తెలిపారు.అ మ్మవారిని చాలా మంది భక్తు లు దర్శించుకుంటారని,గంగ మ్మ తల్లి దర్శించుకున్న వారి కోరికలు నెరవేరుతాయని న మ్ముతారని అన్నారు.గంగమ్మ తల్లి తమను చల్లగా కాపాడాల ని కోరుకుంటూ ప్రజలు ఈ జాతరను నిర్వహిస్తారని వివ రించారు.అమ్మవార్లకు అత్యం త భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకొని పిండి వంటలు వండు కొని పిల్ల పాపలు బంధువుల తో కలిసి సరదాగా గడుపు తారని,ఈ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా మూడు రోజులు పాటు గ్రామీ ణ సంస్కృతిని ప్రతిబింబించే లా గ్రామంలోని యువత యువకులు,మహిళలు కోలాట ప్రదర్శనతో నిర్వహించడం జ రుగుతుందని యాదవ్ కులం పెద్ద గొల్ల కాట్రాల రాంబాబు, సారగొల్ల గడ్డం వీరన్న,గంగా భవాని యాదవ కమిటీ తెలిపా రు.ప్రతి ఒక్కరు పాల్గొని ఈ జాతరను విజయవంతం చేయాలని శ్రీను యాదవ్ కోరారు.

## అగ్నివీర్ మురళి నాయక్ కు అశ్రునివాళి

మల్లూర్ రావు, మే 11, ప్రభాతవార్త



మండలంలోని అన్నన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు బానోతు రాజ్ కుమార్ ( ఢిల్లీ రాజు) ఆధ్వర్యంలో దేశం కోసం,ధర్మం కోసం,దేశ రక్షణ కోసం,భారతదేశ పౌరుల స్వేచ్ఛ కోసం,నమ్ముకున్న సిద్ధాంతం కోసం,దేశ ప్రజల రక్షణే తన లక్ష్యంగా బోర్డర్ పై సేవలు అందిస్తూ శుక్రవారంతెల్లవారుజామున భారతదేశంపై పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన వీర భరతమాత సైనికుడు మురళి నాయక్ కు ఆశ్రునివాళులు అర్పిస్తూ గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీనిర్వహించారు. గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

నల్లబెల్లి, మే 11, ప్రభాతవార్త

దేశంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే రైతు వ్యతిరేక విధానాలపై రైతన్నలు ఏకమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని రైతు సంఘం మండల నాయకులు బోడిగె సమ్మయ్య అన్నారు. రైతులు వ్యవసాయ కూలీలు దేశవ్యాప్తంగా మే 20 తేదిన జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్‌బంద్‌ను రైతు సోదరులందరు పాల్గొని జయప్రదం చేయాలని రైతుబంధు పోస్టర్లు విడుదల చేశారు.



అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తూ పోరాటం చేస్తున్నటువంటి రైతులను అణిచిపెట్టి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సర్వనాశనం చేసేటువంటి విధంగా నరేంద్రమోడి ప్రభుత్వం విధానాలు కొనసాగుతూ ఉన్నాయి. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కడియాల వీరాచారి, గంగారపు లింగయ్య, కడియాల మనోహర్, పల్లె రవి, మేరకుర్తి సారయ్య, గిరవైన సాంబయ్య, బొడిగ నారాయణస్వామి, కత్తి సమ్మయ్య, బొడిగ కోటి, బొడిగ సిద్దు, గుండేటి బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



ఖానాపురం, మే 11, ప్రభాతవార్త

మండలంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తలగంపల రాజశేఖర్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా ఆ కుటుంబానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఒక క్వింటా బియ్యం అందించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతిపట్ల వారు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎర్ర బిక్షంరెడ్డి, ఎర్ర వీరస్వామి, ముదుసు స్వామి, మర్రి వెంకన్న, మర్రి ప్రభాకర్, మర్రి రాజాలు, మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులు ఐక్యతను చాటుకోవాలి

-అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్

చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త



ముదిరాజ్ కులస్తులు ఎల్లప్పుడు ఐక్యతను చాటుకొని హక్కుల సాధనకు ఉద్యమించాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులిదేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో మెప జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో ముదిరాజ్‌లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. అలాంటి వారు కుల వృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. నేటికి ఎంతో మంది పేదరికంలోనే ఉన్నారన్నారు. అందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు సహకరించాలన్నారు. సమస్యల సాధనకు తమవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం జరిగిన శుభకార్యంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, తాడెం రామచంద్రు, సాదనబోయిన అశోక్, నూనె రంజిత్, అల్లాడి రాజు, కాట శ్రీనివాస్, కాటబోయిన సందీప్, దేనబోయిన అనిల్, పిట్టల జయప్రకాష్, దేవేందర్, ప్రభాకర్, రాములు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాది

చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త



పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాదిలాగా పనిచేస్తారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని జీడిగడ్డతండా గ్రామానికి చెందిన భూక్య వినోద్, భూక్య మురళి, భూక్య రాకేష్ భూక్య నవీన్, భూక్య గణేష్‌తో పాటు మరికొంత మంది భూక్య హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. వారందరికి రాణా ప్రతాప్‌రెడ్డి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు దేశ సమైఖ్యతకు పాటుపడుతుందన్నారు. ఇందుకు యువకులు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల హైస్కూల్‌లో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నర్సంపేట, మే 11, ప్రభాతవార్త



పట్టణంలోని గురిజాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాడు తనకు చదువు చెప్పి విద్యా బుద్ధులు నేర్పి తమ అభివృద్ధికి దోహదపడిన గురువులను పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. గురువులతో పాటు కలిసి చదువుకున్న స్నేహితులు అందరు ఇరవై రెండు సంవత్సరాల తరువాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, బ్రహ్మయ్య, సుదర్శన్, ఆనందం, బాబురావు, విజయరాణి, రూపమణి, పూర్వ విద్యార్థులు లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, సొసైటి డైరెక్టర్ ఎర్ర రవీందర్, నాగరాజు, ముత్యాల శ్రీనివాస్, అన్న రాజశేఖర్, పల్లాటి రమేష్, రాజులపాటి అంజన్, గోవిందు కోటి, ఆరె ప్రభాకర్ మర్ర శ్రావణ్, అజ్మీర శ్రీనివాస్, సురేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, మే 11 ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె చేతుల లబ్ధిదారులకు మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంక్షేమంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన యావత్ భారత దేశానికి ఆదర్శమని అన్నారు. అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుండి ఆరు పదులు దాటిన అవ్వల వరకూ అందరికి కంటికి రెప్పల కాపాడిరది మనసున్న మన రేవంతన్న కాంగ్రెస్ సర్కార్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ టి వాణి, ఆర్‌ఐ వీరాస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల సూచనలు పాటించాలి:ఎమ్మెల్యే జారె



దమ్మపేట, మే 11 ప్రభాతవార్త:

వైద్యుల సూచనల మేరకు ప్రజలు మందులు ఉపయోగించాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ బిగ్‌టివి, ఎల్‌విఆర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం సంతోషకరం అన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహాలు పాటిస్తే అనారోగ్య సమస్యలు జటిలం కాకముందే నివారించుకోవచ్చునని అన్నారు. వైద్యుల సూచనల మేరకు మందులు ఉపయోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైచెర్మన్ వాసం శ్రీనివాస్ రాణి, కొయ్యల అచ్యుతరావు, ముళ్లపూడి వెంకటేశ్వరరావు, మడకం రాజేష్, బిగ్‌టీవీ రిపోర్టర్ వినోద్, బొల్లికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉప కేంద్రానికి తాళం వేసిన మహిళ

- విద్యుత్ అధికారులతో స్థల దాత మహిళ సమావేశం
- తేల్చి చెప్పిన విద్యుత్ శాఖ - పర్మినెంట్ ఉద్యోగం సాధ్యపడదు
- ఔట్సోర్సింగ్‌లో ఆపరేటర్ నియామకం

కారేపల్లి మే 11 ప్రభాతవార్త :



సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామంలో ఏర్పాటుచేసిన విద్యుత్ ఉప కేంద్రానికి స్థలదాత రెండు రోజుల క్రితం తమ కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించలేదని తెలుపుతూ తాళం వేశారు. దీంతో ఆదివారం కొత్త లింగాల విద్యుత్ సబ్స్టేషన్ వద్ద విద్యుత్ అధికారులు డి ఈ రామారావు ఏడి ఆనంద్ ల సమక్షంలో స్థలదాత కుటుంబ సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు వాంకుడోత్ జగన్ ఇస్లావత్ బన్సీలాల్ లతో సమావేశం నిర్వహించారుఇందులో ప్రధానంగా సబ్స్టేషన్ నిర్మాణానికి స్థలం ఇచ్చామని మాకు పర్మినెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బాధితురాలు లాకావత్ లక్ష్మి తెలుపగా విద్యుత్ అధికారులు మాత్రం సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా ఔట్సోర్సింగ్ విధానంలో నియామకం చేస్తామని పర్మినెంట్ జాబుకు



అలాంటి అవకాశం లేదని విద్యుత్ అధికారులు తేల్చి చెప్పారు. సమస్య పరిష్కారం కాకపోతే స్థలం విషయమై రెవెన్యూ వ్యవస్థకు అప్పగిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే సింగరేణి మండలం భాగ్యనగర్ తండాలో 2016 సంవత్సరం నందు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టారు. దీనికి సంబంధించి స్థల దాత లాకావత్ లక్ష్మి 14 కుంటల భూమిని అప్పగించారు. స్థలానికి బదులుగా కుటుంబానికి ఉపాధి అవకాశం కల్పిస్తామని మాజీ ప్రజా ప్రతినిధుల సమక్షంలో మాట్లాడారు. దీనికి సంబంధించి పలుమార్లు విద్యుత్ సబ్స్టేషన్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. సంవత్సరాలు గడిచిన ఈ విషయమై తన కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించలేదని తెలుపుతూ స్థల దాత లాకావత్ లక్ష్మి శుక్రవారం విద్యుత్ ఉపకేంద్రానికి తాళం వేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏయి శ్రీనివాస్ రెడ్డి, కామేపల్లి ఎస్సై, సింగరేణి మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్, ఆలోత్ మోహన్, భూక్య యుగంధర్, స్థలదాత లాకవతు లక్ష్మి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



తల్లాడ, మే 11, ప్రభాతవార్త

ఈ నెల 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టియుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఆదివారం తల్లాడలో శ్రీరామ కోల్డ్ స్టోరేజి వద్ద హమాలీ కార్మికులతో కలిసి ఆయన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ లాల్‌మియా, భూక్య బాలు, రమేష్, శ్రీను, కృష్ణ, నాగేశ్వరరావు, రాము, నాగుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:



కామేపల్లి శివారు పెద్ద లచ్చ తండా కు చెందిన జర్పుల బద్రు పద్మ ల కుమార్తె అఖిల (పావని),పండి తాపురం గ్రామానికి చెందిన అరవ గోవిందు నాగమణిల కుమార్తె భవ్య శ్రీ,చల్లా వీరన్న కుమార్తె నవ్య,ఖమ్మం పట్టణ వాస్తవ్యులు కోడి లింగయ్య సుభద్ర ల కుమారుడు సందీప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగ్గా రం గ్రామస్థులు భారీ ఉప్పల య్య ఉమాల కుమార్తె అనూష ల వివాహ కార్యక్రమాల్లో డిసి సిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆదివారం పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.సాంప్రదాయాల కనుగుణం గా పెద్దల ఎదుట ఒకటైన మీరు అన్యోన్య దాంపత్యంతో పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అజ్మీర రాందాస్ , బి.సుమన్,అజ్మీర అర్జున్, అజ్మీర మహేందర్, అజ్మీర బద్రు,బొమ్మగాని పిచ్చ య్య, పల్లె ఉపేందర్ రావ్, చింతల వెంకటేశ్వర్లు, అరవ లాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపేటలో బుగ్గవాగు బ్రిడ్జి, మెటల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయండి

- ఎమ్మెల్యేకు వినతి

తల్లాడ, మే 11, ప్రభాతవార్త



మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో గోపాలపేట నుండి మేడేపల్లి వరకు బుగ్గవాగు మీద బ్రిడ్జి, మూడు కిలోమీటర్ల మెటల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆదివారం ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు నాయకులు, రైతులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, కూచిపూడి వెంకటేశ్వరరావు, పేరసాని వెంకటేశ్వర్లు, రాయల సీతారామారావు, గోవిందు శ్రీనివాసరావు, అమర్నేని సత్యనారాయణ, పిన్ని హరీష్, తాళ్ళూరు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

కారేపల్లి మే 11 ప్రభాతవార్త :



మండల పరిధిలోని వెంకట సాయి నగర్ లో బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు నోముల ఆదినారాయణ, అక్కినపల్లి సంపత్ ఆచార్యులు, చింతోజు బ్రహ్మచారి, వెంకటస్వామి, వారి శిష్య బృందం చే... మంత్రోచ్చారణ నడుమ విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా భక్తులు సాంస్కృతిక నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ భక్తి పారవశ్యాన్ని ప్రదర్శించారు. దీంతో వెంకట సాయి నగర్ లో పండుక వాతావరణం సంతరించుకుంది. అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చివరి రోజైనా సోమవారం గ్రామదేవతలకు బోనాల సమర్పణ కార్యక్రమం ఉంటుందని.. శ్రీ వెంకట సాయి నగర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చాందావత్ లక్ష్మణ్, ఈసం భాస్కర్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంబాబు, నాగేశ్వరరావు, రామారావు, దుర్గయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి, ఎంపి, ఎమ్మెల్యే

తల్లాడ, మే 11, ప్రభాతవార్త




మండల పరిధిలోని నారాయణపురం, మల్లారం గ్రామాల్లో నూతన వధూవరులను రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీర్వదించారు. నారాయణపురంలో, మల్లారంలో జరిగిన కార్యక్రమాల్లో నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుండేటి వీరారెడ్డి, ఎర్రి నరసింహారావు, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన ముచ్చర్ల మాజీ సర్పంచ్

కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:

ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బానోత్ హ రిప్రియ హరిసింగ్ నాయక్ నివాసంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో బి ఆర్ ఎస్ నాయకురాలు,కామేపల్లి మం డలం ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,మహ బూబాద్ మాజీ పార్లమెంట్ మెంబర్ కవిత తదితరులు పాల్గొన్నారు.నూతన వధూవ రులను వారు ఆశీర్వదించారు.



## పెద్దమ్మ తల్లి తిరునాళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపి రామసహాయం





కల్లూరు, మే 11 ప్రభాతవార్త :

మండల పరిధిలో ని బత్తులపల్లి గ్రామంలో శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, మహిళలు బోనాలు , కాయాకర్పూరాలు సమర్పించారు. పెద్దమ్మ తల్లికి మేకపోతులు, పొట్టేలు ఊరేగింపుగా తీసుకువెళ్లి బలి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పోతిని రమేష్, కుల నాయకుడు బోస కృష్ణ, కుల పెద్ద రాజిని ముత్తారావు, ఆలయ పూజారి పోతిని కృష్ణ, రాజిని సంజీవ (పోతురాజు), కోర్రా బంతి రావు, రామకృష్ణ, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్జేసి పూర్వ విద్యార్ధుల సమ్మేళనం

ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త:

ఖమ్మం నగరం లోని ఆర్జేసి డిగ్రీ కళాశాల 2000 2003 బిఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు పలుకరించుకున్నటూ సందడి చేశారు. ఆటపాట లతో ఉత్సాహం గా గడిపారు. ఒక్కసారి గా చిన్న పిల్లలు గా మారి పోయి డ్యాన్స్ లతో హుషారు గా గడిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరు కాగా విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొంటూ ఉల్లాసం గా గడిపారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.భవిష్యత్ లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.తమ కళాశాల నుండి.ఇప్పటి వరకు 25 వేల మంది విద్యార్థులుబయటకు వెళ్ళి వివిధ రకాల ఉద్యోగాలలో స్థిర పడటం అభినందనీయం అన్నారు.తమ విద్యార్థులు సేవా రంగంలో ఎల్ల వేళలా ముందు న్టారని తెలిపారు. ఆర్జేసి కళాశాల అంటే క్రమ శిక్షణ కు మారుపేరని తెలిపారు. దీనిని భవిష్యత్ లోనూ చెప్పు కొనేలా విద్యార్థులు




మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ శ్రీనివాస రెడ్డి, బోటనీ లక్ష్మణ్ రావు,ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, పూర్వ విద్యార్థులు రామారావు, నాగమణి, చైతన్య, సుప్రియ, వెంకటేశ్వర్లు,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సీతక్క



బూర్గంపహాడ్, మే 12,ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిరెడ్డి కోటిరెడ్డి, ఇందిరా దంపతుల కుమారుడు జగన్మోహన్ రెడ్డి కీ పంచకట్టు వేడుకలు, కుమార్తె షర్మిల రెడ్డి కీ ఓణి అలంకరణ వేడుకలో భాగంగా ఆదివారం వారి స్వగృహానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి తన సరి అనసూర్య సీతక్క, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి పాల్గొన్నారు. చిన్నారులకు నూతన వస్త్రాలను అందజేశారు. పిల్లలు ఇద్దరినీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెం పూడి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్టా విజయ గాంధీ , మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, చింత రవీందర్ రెడ్డి, నాయకులు, అశ్వాపురం మండల నాయకులు,మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన పోట్రు ప్రవీణ్

పెనుబల్లి, మే 11, ప్రభాతవార్త:



మండల పరిధిలోని విఎమ్. బంజర్ లో వంగ సీతారామయ్య ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన భువనపాలెం కు చెందిన యలమంచి రాంబాబు, కల్పన దంపతుల కుమార్తెలు జస్విత అండ్ హస్విత ల హాఫ్ శారీ ఫంక్షన్ లో పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు ప్రవీణ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## వివాహా కార్యక్రమానికి హాజరైన సండ్ర

పెనుబల్లి, మే 11, ప్రభాతవార్త:

పెనుబల్లి మండలం, పాతలంకపల్లి గ్రామానికి చెందిన నున్నా శ్రీనివాసరావు రమాదేవి దంపతుల కుమారుడు అఖిల్ వివాహ శుభ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెల్లగొర్ల జనార్ధన్, ముత్తం పురుషోత్తం, రాధాకృష్ణ, చిలుకూరి వెంకటరమణ, మందా రవి తదితరులున్నారు.




## దేవాలయ ప్రతిష్టా మహోత్సవంలో సండ్ర

పెనుబల్లి, ప్రభాతవార్త, మే 11:



మండల పరిధిలోని లంకపల్లి గ్రామ శివారు గుర్రై గురవాయి గూడెం గ్రామంలో జరిగిన రామాలయ ప్రతిష్ట మహోత్సవంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర.వెంకట వీరయ్య పాల్గొన్నారు.గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా చివరి రోజు ఈరోజు జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట,మహోత్సవం నందు సండ్ర పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సండ్రవెంట గ్రామస్తులు ముత్తుం.పురుషోత్తం జక్కంపూడి. శ్రీనివాసరావు, తెల్లగొర్ల. జనార్ధన్ మంద రవి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు సత్తుపల్లిలో ఎంపీ రఘురాంరెడ్డి పర్యటన

సత్తుపల్లి మే 11 ప్రభాతవార్త :



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి సోమవారం సత్తుపల్లిలో పర్యటించనున్నారు. సత్తుపల్లి పట్టణంలోని ఏం సూర్ రోడ్ లో ఉన్న వేలాద్రి అర్బన్ పార్క్ లో అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ఎంపీ ఆర్ రఘురామిరెడ్డి ప్రారంభించను న్నారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నీలాద్రి అర్బన్ పార్క్ సత్తుపల్లి నందు వివిధ అభివృద్ధి పనులు అనగా బోటింగ్ , లైబ్రరీ, ఆర్ ఓ ప్లాంట్, ఎన్ ఐ ఎఫ్ మెషిన్, యోగాషెడ్‌లను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి డి.భీమా నాయక్, ఐఎఫ్ఎస్సి, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, భద్రాద్రి సర్కిల్; కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్, సత్తుపల్లి అటవీ డివిజనల్ అధికారి వి.మంజుల తదితరులు హాజరు కానున్నారు.

## స్వగ్రామంలో పెళ్లికి హాజరైన పసుమర్తి

కల్లూరు, మే 11, ప్రభాతవార్త:

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పసుమర్తి స్వగ్రామం అయిన గోపాల దేవబోయినపల్లి లో ఆదివారం జరిగిన కునుసోత్ బద్రు నాగమణి దంపతుల కుమార్తె ప్రియాంక అండ్ గాంధీ మోహన్ ల వివాహానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గోపాలదేవబోయినపల్లి కాంగ్రెస్ నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**-ఏ.జే.రమేష్,సిఐటియు జిల్లా కార్యదర్శి**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ విధానాలను నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. భద్రాచల పట్టణ సిఐటియు పట్టణ కమిటీ సమావేశం ఎస్.అజయ్ కుమార్ అధ్యక్షతన కామ్రేడ్ బండారు చందర్రావు భవన్లో జరిగింది. ఈ దేశవ్యాప్త సమ్మెలో 10 కేంద్ర కార్మిక సంఘాలతో పాటు రాష్ట్ర కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు పాల్గొంటున్నాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు లాభం చేస్తూ కార్మిక ఉద్యోగులను దెబ్బతీస్తోందని, ఇటువంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పని గంటలను పెంచుతోందని జీతాలు తగ్గిస్తుందని కార్మికులకు ఉన్న కొద్దిపాటి సౌకర్యాలను తీసివేస్తోందని అన్నారు. కావున కార్మికులు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ సమ్మెలో పాల్గొనాలని కోరారు. అనంతరం సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ 20వ తేదీ స్థానిక ఎండిఓ కార్యాలయం నుండి ప్రదర్శన ఉంటుందని అందులో కార్మికులు ఉద్యోగులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్, నకిరికంటి నాగరాజు, సంద్ర భూపేందర్, గుమ్మడి నాగరాజు, ఎన్.వెంకటలక్ష్మి, పి.శివకుమారి, యు.రమా, చంటి, ఎన్.సంతోష్, టీ.ముత్తయ్య, జె. ప్రసాద్, అప్పారి రాము, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# ఎర్రగడ్డతండాలో అమరజవాన్‌కు ఘన నివాళి

కూసుమంచి, మే 11 (ప్రభాతవార్త) :



ఇండియా, పాకిస్థాన్ బోర్డర్ లో జరిగినటువంటి కాల్పులలో వీరమరణం పొందిన జవాన్, బంజారా ముద్దుబిడ్డ మురళి నాయక్ కు ఎర్రగడ్డ తండా గ్రామంలో యువకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘన నివాళుర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేశం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా యుద్ధంలో పాల్గొని చివరకు వీరమరణం పొందారని కొనియాడారు. ఎంతో ధైర్యంతో ముందుకు వెళ్లిన మురళీ నాయక్ కు దేశం రుణపడి ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాం అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**- నేడు వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం..**

**- కూసుమంచి ఎంఈవో రాయల వీరస్వామి**

కూసుమంచి, మే 11 (ప్రభాతవార్త) :



ప్రభుత్వం విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కూసుమంచి ఎంఈవో రాయల వీరస్వామి తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం కూసుమంచి ఉన్నత పాఠశాల, కూసుమంచి కేజీబీవీలలో శిక్షణ శిబిరాలు ఏర్పాటుకు ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరాలు సోమవారం నుంచి ప్రారంభించి 15 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమీపంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా మెళకువలు నేర్చుకోవాలన్నారు. ఈ శిబిరాల్లో క్రీడలు, డ్యాన్సులు, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీషు తదితర అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# గాదె కేశవరెడ్డి నివాసానికి మంత్రి సీతక్క

అశ్వాపురం, ప్రభాతవార్త :



పినపాక నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశ్వాపురం మండలానికి చెందిన గాదె కేశవరెడ్డి నివాసానికి ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క విచ్చేసి తేనేటి విందు స్వీకరించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి కుమారుని వివాహానికి రావాలని ఆహ్వానం పలకగా తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు. లగ్న పత్రిక రోజు వచ్చి ముందుగా శుభాకాంక్షలు తెలియజేసి మళ్లీ వివాహానికి హాజరవుతానని చెప్పారు.




# ఉచిత నెలనెలా వైద్య శిబిరం విజయవంతం

నేలకొండపల్లి, మే 11 ప్రభాతవార్త:



అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ (సిపిఎం కార్యాలయం) నందు ఉచితంగా నిర్వహించిన 29వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 138 మంది రోగులకు వైద్యులు వైద్య సేవలు అందించారు. వైద్య శిభిరంలో షుగర్, బిపిలతో పాటు ఇతర సాధారణ వ్యాధులకు డాక్టర్‌లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించారు. నెలకు సరిపడా మందులను కేవలం రూ.100లకే అందించారు. శరత్ మాక్సి విజన్ ఖమ్మం వారిచే 25మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిభిరంకు ప్రతి నెల విశేషంగా స్పందన లభిస్తున్నదని ఆయన చెప్పారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిభిరంను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. వైద్య సేవలను అందించిన ఎండి, జనరల్ మెడిసన్ డాక్టర్ కొల్లి అనుదీప్, ఎంబిబిఎస్ డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్, వాలంటీర్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిపి చెకప్ చేసి మందులు వేసుకునే విధానంలో సేవలు అందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, స్ధానిక ప్రభుత్వ ప్రాథమిక హస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, వసుంధర ఒకేషనల్ విద్యార్ధులకు ఎన్‌జిఆర్ ఫౌండేషన్ తరుపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిభిరానికి వచ్చిన వారందరికి నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు గెల్లా జగన్‌మోహన్‌రావు దంపతులు అల్పాహారం వితరణగా అందచేసారు. ఈ వైద్య శిభిరంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు ఎస్‌కే.జమాల్‌పాషా, కొంగర నారాయణరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, వాలంటీర్‌లు సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో వల్లంచెట్ల భాస్కరరావు, అబ్దుల్ రహీం, ఏలూరి కోదండ రామారావు, దండా సైదారావు, హారిక, సామాల మల్లిఖార్జున్‌రావు, డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి సిపిఐ వినతి

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం రూరల్ మండల పర్యటనలో భాగంగా పెద్ద తండలో ఓ వివాహ వేడుకకు హాజరైన మంత్రిని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ , దండి రంగారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏదులాపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న (ఏఐటియుసి) అనుబంధ సంఘం వర్కర్లకు ఎల్1 లిస్టులో అర్హత వచ్చినప్పటికీ, అధికారులు క్యాన్సల్ చేసినట్టుగా తెలిపారు. కార్మికులుగా పనిచేస్తున్నారే తప్ప వారంతా కడు నిరుపేదలని, ఎల్ 1లో వచ్చిన అర్హత ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి పరిశీలన చేస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు పొన్నెకంటి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అనుముల నరేందర్ రెడ్డి సభ్యులు నారపాటి సునీత, ఆర్ నాగభూషణం, సిహెచ్ వెంకన్న, బీ పిచ్చమ్మ, జి లక్ష్మి ,వి కళ్యాణి, బి ఉపేంద్ర , ఆర్ శ్రీశైలం ,వి రాంబాబు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా యోగనందలక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**-వేదోక్తంగా ఎదుర్కోలు ఉత్సవం**

**-నేడు లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి అనుబంధ దేవాలయమైన యోగనంద శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలకు శనివారం ఉదయం అంకురార్పణ చేయగా అభిషేకం, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రుత్విగ్వరణం, రక్షాబంధనం, వాస్తుపూజ, సాయంకాలం మృత్యుంగ్రహణం, అంకురార్పణ, రాత్రి గరుధపటానికి గరుడాహ్వానం క్రతువులు జరగగా, ఆదివారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మూలవరులకు అభిషేకం,





అగ్నిప్రతిష్టాపన, ధ్వజారోహణం, సాయంత్రం భేరీపూజ, దేవతాహ్వానం, బలిగజ్జెలు, ఎదుర్కోలు ఉత్సవం వంటి క్రతువులను వేదోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా స్వామి వారి పెరుమాళ్ళను గరుధవాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవ నిర్వహించారు. శ్రీస్వామి వారి కళ్యాణానికి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం తరుపున కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, చిన్నజీయర్ స్వామి తరుపున జీయర్‌మఠం భద్రాచలం అధ్యక్షులు గట్టు వెంకటాచారిలు పట్టువస్త్రాలను సమర్పించారు. కాగా సోమవారం ఉదయం అగ్నిసమారోపణ, అగ్ని ఆరాధన, చిత్త నక్షత్రాన్ని పురస్కరించుకుని



సుదర్శనహోమం,సాయంకాలం శ్రీస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం జరగనుంది.



# ముగ్గురు మంత్రులు, ఎమ్మెల్యే పనితీరు అమోఘం

**అభివృద్ధిని చూసి ఏడుస్తున్న ప్రతిపక్షాలు**

**ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి**

తల్లాడ, మే 11, ప్రభాతవార్త

దరిద్రమైన ధరణిని అమలుచేయడంతో పాటు కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి తెలంగాణ పాలిట బీఆర్ఎస్ ప్రభుత్వం శాపంగా తయారుచేసిందని ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి బీఆర్ఎస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 15 లక్షలతో నిర్మించే సిసి రోడ్ల పనులకు ఖమ్మం ఎంపి, స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్‌తో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గంలో చక్కగా పనిచేస్తుండగా జిల్లాలో ముగ్గురు మంత్రులు అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకవ వచ్చాక రూ. 21 వేల కోట్ల ఋణమాఫీ, 12 వేల కోట్ల సన్నబియ్యం, 6 వేల కోట్ల రాజీవ్ యువ వికాసం, 55 లక్షల కుటుంబాలకు 0 బిల్ అమలుచేసిన కాంగ్రెస్ పార్టీని అభినందించాల్సింది పోయి దరిద్రమైన పథకాలతో ప్రజలపై రుద్ది తెలంగాణను కోలుకోలేని దెబ్బ తీసిన బీఆర్ఎస్ నాయకుల కాంగ్రెస్‌పై పడి ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది నాలుగున్నర లక్షల ఇందిరమ్మ గృహాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంజూరు కానున్నాయని, నాలుగేళ్ళలో ఇళ్ళ సమస్య తీరనుందని గుర్తు చేశారు. ఎంపి కోటా క్రింద తల్లాడ మండలానికి కోటి రూపాయలకు పైగా నిధులు కేటాయించడం జరిగిందని, జిల్లాలో రూ. 25 కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపడం



జరిగిందని ఎంపి అన్నారు.



**చేసిన పనులు కూడా చెప్పుకోలేకపోతున్నాం... ఎమ్మెల్యే ఆవేదన...**

సత్తుపల్లి నియోజకవర్గానికి ఏడాదిన్నర కాలంలో గతంలో ఎవరూ చేయలేని అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ హయాంలో చేసినా అబద్దాలను ప్రచారం చేస్తున్నారు తప్పా, చేసిన పను లను చెప్పుకోలేకపోతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆవేదవ వ్యక్తం చేశారు. ఎంపితో కలిసి సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంపి కూడా నియోజకవర్గానికి రూ. 5 కోట్ల వరకు కేటాయించారని, తాము ఒక పినపాక గ్రామ పంచాయితీకే రూ. 2.67 కోట్లతో సిమెంట్ రోడ్లు, ఈజీఎస్ నుండి మండలంలో 200 పశువుల షెడ్లు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్రంలో ఆర్థిక భారం ఉన్నా ముఖ్యమంత్రి అభివృద్ధి సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తున్నారని, డ్వాక్రా మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను విక్రయించడం కోసం మార్కెట్ సౌకర్యం కల్పించడం కోసం, వారికి బస్సులతో పాటు పారిశ్రామిక రంగంలో కూడా ప్రోత్సహించడం కోసం కృషిచేయడం జరుగుతుందని గుర్తు చేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామాగా సత్తుపల్లి నియోజకవర్గం ముందుందని, భవిష్యత్తులో పినపాక గ్రామపంచాయితి అభివృద్ధికి ఎంపి, ఎమ్మెల్యే నిధులు పుష్కలంగా మంజూరు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. పినపాక పంచాయితీలో అభివృద్ధికి గుర్రం శ్రీనివాసరావుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనాథ్. సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, అడపా అనిల్ చౌదరి, గణేశుల రవి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎస్సై బి. కొండలరావు, దుండేటి వీరారెడ్డి, గుర్రం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలి...ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

నేలకొండపల్లి, మే 11 ప్రభాతవార్తః



ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని, అందరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నదే నా ఆకాంక్ష అని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం శంకరగిరితండాలో నూతనంగా నిర్మించిన రామాలయం నందు శ్రీసీతారామ, లక్ష్మణ, శ్రీఆంజనేయస్వామి, దేవాలయ శిఖర, ధజ్వస్థంభం ప్రతిష్టాపన మహోత్సవంకు ముఖ్యఅతిధిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసారు. అంతకు ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి దేవాలయం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలు అందరూ ఎల్లప్పుడు సుభిక్షంగా ఉండాలని, వివిద రంగాలలో ఉన్న వారందరిని ఉన్నత శిఖరాలకు చేర్చాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం మంగాపురంతండా గ్రామంకు చెందిన రాజారామ్‌పేట పిఏసిఎస్ అధ్యక్షుడు ధీరావత్ బాలాజీ, శాంతి,శ్యామల దంపతుల కుమారుడు వివాహ మహోత్సవంకు హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన వధూవరులు గోపి, నందినిలను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, కడియాల శ్రీనివాసరావు, అనంతు కాశయ్య, దోసపాటి చంద్రశేఖర్, వల్లాల రాధాకృష్ణ, గుండా బ్రహ్మం, కుక్కల హనుమంతరావు, కోటేశ్వరరావు, రాయపూడి నారాయణరావు, బచ్చుకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, చిట్టిశెట్టి వెంకటేష్, మీసా నాగేశ్వరరావు, జంగం లక్ష్మీనారాయణ, కడియాల నరేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, నల్లాని మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ఎంసెట్ ఫలితాలలలో బ్రిలియంట్ విద్యార్థుల విజయకేతనం

సారపాక, మే 12, ప్రభాతవార్త:



సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఆదివారం ప్రకటించిన తెలంగాణ ఎంసెట్ ఫలితాలలో మరొకసారి విజయకేతనం ఎగర వేశారు. ఇంజనీరింగ్ విభాగంలో రస్మిత రెడ్డి 8688 ర్యాంకుతో మొదటి ర్యాంకు సాధించగ వినయ్ శరణ్ చౌదరి 11522వ ర్యాంకుతో రెండవ ర్యాంక్ సాధించారు. అగ్రికల్చరల్ , ఫార్మసీ విభాగంలో సాత్విక 20143వ ర్యాంకుతో మొదటి ర్యాంకు సాధించగా 21406వ ర్యాంకుతో 2 ర్యాంకు సాధించగా, మరో నలుగురు విద్యార్థులు ఇంజనీరింగ్ విభాగంలో 25000 లోపు ర్యాంకులను సాధించారు. అదేవిధంగా అగ్రికల్చరల్ ,ఫార్మసీ విభాగంలో కూడా ముగ్గురు విద్యార్థులు 27000 లోపు ర్యాంకులను సాధించి బ్రిలియంట్ విద్యార్థులు మరొకసారి సారపాక కీర్తి కిరీటాన్ని రాష్ట్ర స్థాయిలో నిలిపారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డా.బి.ఎన్.మాట్లాడుతూ ... గ్రామీణ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు బ్రిలియంట్ కాలేజ్ నందు ఎంసెట్ కోచింగ్ తీసుకుని 99 ఉత్తీర్ణత సాధించినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ ఎంసెట్ ఫలితాలలో మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమెంటో ఇచ్చి అభినందనలు తెలియజేశారు. మంచి ఫలితాలను సాధించేందుకు సహకరించిన తల్లిదండ్రులకు , అధ్యాపకులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.